
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక



వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫెన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కలిగిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 264 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 6 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 264 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 6 August 2024 PAGES : 8 PRICE : 5/-

## బ్రాండ్ ఏపీ దెబ్బతీసేలా

# వైసీపీ పాలన

- గత ఐదేళ్ల పాలనలో అంతా విధ్వంసం
- లక్ష్యాలకు అనుగుణంగా అధికారులంతా ముందుకెళ్లాలి
- మనం తీసుకునే నిర్ణాయాల వల్ల వ్యవస్థలు మారే పరిస్థితి ఉంటుంది
- ధాన్యం విక్రయించిన 48 గంటల్లో రైతు ఖాతాల్లోకి డబ్బు
- గత ప్రభుత్వం నిలిపేసిన ఆదరణ పనిముట్లు వెంటనే పంపిణీ
- కేంద్ర ప్రభుత్వ నిధులను జగన్ ప్రభుత్వం డైవర్ట్ చేసింది
- రాష్ట్రం ఇవ్వాల్సిన రూ.1,603 కోట్లు ఇవ్వలేదు
- గ్రామీణ ప్రాంతాల్లో కూడా గృహనిర్మాణ డబ్బులు మరో రూ.500 కోట్లను డైవర్ట్ చేసింది



**అమరావతి**

రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల్లో వారి ఖాతాల్లోకి డబ్బు జమ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. బీసీల్లో వారసత్వంగా వచ్చే వత్తులను ప్రోత్సహించడానికి గతంలో ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందించాం. కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా పనిముట్లు లబ్ధిదారులకు అందించకుండా పక్కనబెట్టింది. అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు చిత్తూరు, అల్లూరి సీతారామరాజు మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో పనిముట్లు పంపిణీ చేయలేదు. వాటిని వెంటనే లబ్ధిదారులకు అందించాలి. 2014-19 మధ్య పలు చోట్ల బీసీ భవనాలు నిర్మించతలపెట్టాం. వాటిని కూడా గత ప్రభుత్వం పూర్తి చేయలేదు...సాధ్యమైనంత త్వరగా ఆ బీసీ భవనాలు పూర్తి చేయాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సామాజిక న్యాయం జరగాలి. మొన్నటి ఎన్నికల్లో మేము కూడా సోషల్ రీ ఇంజనీరింగ్ నిర్వహించాం. చట్ట సభల్లోకి - మిగతా3లో



## మొక్కలు నాటే కార్యక్రమం

# బాధ్యత పవన్‌దే

- పవన్‌కు పెద్ద బాధ్యత అప్పగించిన సీఎం చంద్రబాబు
- ఏపీలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలి
- భారీగా చెట్లు పెంచి అటవీ సంపద పెంచాలి
- ఒకేసారి 5నుంచి 10లక్షల మ్నొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టాలి
- దీనికి డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ బాధ్యతలు తీసుకోవాలి

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో భారీగా చెట్లు పెంచి అటవీ సంపద పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మొక్కలు నాటే కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బాధ్యత తీసుకోవాలని సీఎం కోరారు. ఏపీ సచివాయంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో చంద్రబాబు చేపట్టిన సమావేశం కొనసాగుతోంది. ఈ సందర్భంగా వచ్చే వందరోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను వ్యవసాయ, ఆక్వా, ఫిషరీస్, ఉద్యానవన, అటవీ శాఖల అధికారులు సీఎంకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ రంగంపై అధికారులు సీఎంకు ప్రజెంటేషన్ ఇచ్చారు. - మిగతా3లో



## బంగ్లాదేశ్ ఎయిర్‌క్రాఫ్ట్ కలకలం

- భారత గగనతలంలోకి ఆ దేశ ఎయిర్‌క్రాఫ్ట్
- వెంటనే గాల్లోకి ఎయిర్‌ఫోర్స్ యుద్ధ విమానం..!
- అప్రమత్తమైన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్
- భారత్ - బంగ్లా సరిహద్దుల్లో హైఅలర్ట్
- అదనపు బలగాలను మోహరిస్తున్న బీఎస్ఎఫ్

# ఫస్ట్ మీటింగ్‌లోనే ఫుల్ క్లారిటీ



- విజన్ బయటపెట్టిన పవన్ కళ్యాణ్..
- గతంలో ఏ ఒక్కరూ చేయని విధంగా గ్రామాలను అభివృద్ధి చేయాలి
- ప్రజల భాగస్వామ్యంతో ముందుకెళ్లాలి
- ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అందిచడం, గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం, ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకోవడంపై పవన్ కళ్యాణ్ అధికారులకు కీలక ఆదేశాలు
- గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలి

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన విజన్‌ను కలెక్టర్ల సదస్సులో చెప్పేశారు. మంత్రివర్గం కూర్పునకు ముందు అందరూ పవన్ కళ్యాణ్‌కు హెూంశాఖ కేటాయిస్తారంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. కానీ తాను ఏరికోరి గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖలను తీసుకోవడం వెనుక ఉద్దేశం ఏమిటో కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో బయటపడింది. గ్రామాల అభివృద్ధి ఎంత అవసరం.. పట్టణాలు, నగరాలతో పాటు గ్రామాలను ఏవిధంగా తీర్చిదిద్దాలనే విషయంలో పవన్ కళ్యాణ్ ఫుల్ క్లారిటీతో ఉన్నట్లు ఈ కాన్ఫరెన్స్ ద్వారా తెలిసింది. అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించి.. రాష్ట్రాన్ని ఏ విధంగా - మిగతా3లో



## నా రాజీనామా అడిగే నైతిక హక్కు యెడ్యూరప్పకు లేదు

- 'యెడ్యూరప్పపై పోక్సో కేసు ఉంది
- ఆయనపై ఎన్ని కేసులు ఉన్నాయో మీకు తెలుసా..?
- ఆయనపై చార్జిషీట్ దాఖలైంది
- కోర్టు బెయిల్ ఇచ్చింది కాబట్టి బయట ఉన్నారు
- సీఎం సిద్ధరామయ్య

# ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం



- మాజీ మంత్రి పేర్ని నాని
- ఉమ్మడి ఏపీలో కూడా ఏ రోజు చూడని పోలీసు పోకడలను చూస్తున్నాం
- బీహార్, యూపీ రాష్ట్రాల్లో ప్రభుత్వ ప్రేరేపిత హింస గతంలో చూశాం
- ఏపీలో ఇప్పుడు అదే రాజకీయ ప్రేరేపిత హింస మళ్లీ చూస్తున్నాం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన రెండు నెలలుగా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఉమ్మడి ఏపీలో కూడా ఏ రోజు చూడని పోలీసు పోకడలను చూస్తున్నామని విమర్శించారు. బీహార్, యూపీ రాష్ట్రాల్లో ప్రభుత్వ ప్రేరేపిత హింస గతంలో చూశామని అన్నారు. ఏపీలో ఇప్పుడు అదే రాజకీయ ప్రేరేపిత హింస మళ్లీ చూస్తున్నామని చెప్పారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన నేతల చేతిలో పోలీసులు అగౌరవం పొందుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్నరాజకీయ హింసకు సాక్షులుగా నిలుస్తున్నారని అన్నారు. పోలీసుల ముందే హత్యలు జరుగుతున్నాయని అయినా వాళ్లు ఎక్కడా సాక్ష్యం చెప్పరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిగ్గు పడాల్సిన విషయం నంద్యాలలో జరిగిన హత్య అని చెప్పారు. రిటైర్డ్ డీజీపీ,రిటైర్డ్ ఐజీ చేతిలో పోలీసు వ్యవస్థ నడుస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రస్తుతం లా అండ్ - మిగతా3లో



## అమెరికా మాంద్యం భయాలతో కుప్పకూలిన స్టాక్ మార్కెట్...

- రూ.16 లక్షల కోట్ల సంపద ఆవిరి
- ప్రభుత్వ రంగ బ్యాంకులు, మెటల్, రియల్ ఎస్టేట్, ఇంధనం, మౌలికవసతులు, ఆటోమొబైల్, ఐటీ పరిశ్రమల షేర్లు తీవ్ర కుదుపులు
- నష్టాల నుంచి తప్పించుకున్న హెచ్ యూఎల్, నెస్లే ఇండియా షేర్లు

## ప్రభుత్వ ఉద్యోగులకు ఉండే రూల్స్...

# మాకు ఇవ్వాల్సిందే..

- సచివాలయ ఉద్యోగులకు పదోన్నతి ఛానల్ క్రియేట్ చేసి, పదోన్నతులు కల్పించాలి
- సచివాలయ ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలి
- కొన్ని సమస్యలను సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకు వెళ్లాం
- గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు సమావేశం

**విజయవాడ**

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు సోమవారం సమావేశం నిర్వహించారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా పాలకులకు విజ్ఞాపన పత్రాలు అందచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావు మాట్లాడుతూ... కొన్ని సమస్యలను సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకు వెళ్లామని - మిగతా3లో



# బ్రాండ్ ఏపీ దెబ్బతీసేలా వైసీపీ పాలన

-మొదటిపేజీ తరువాయి

రాని కులాలు ఇంకా ఉన్నాయి. మేము చేపట్టిన సోషల్ రీ ఇంజనీరింగ్ వల్ల రజక సామాజిక వర్గానికి చెందిన వారిని మొదటి సారి అసెంబ్లీకి తీసుకొచ్చాం.

ప్రస్తుతం చేనేత వస్త్రాలకు మళ్లీ ప్రాధాన్యం వస్తోంది. ఆధునీకరణ జోడిస్తే ఆర్థికంగా ఆయా వర్గాలను ఏ విధంగా పైకి తీసుకురావచ్చో కలెక్టర్లు, సంబంధిత అధికారులు బాధ్యత తీసుకోవాలి. ముస్లింలలో కూడా పేదరికం ఎక్కువగా ఉంది. ఎక్కువ మంది ఆటో మొబైల్ రంగంలో ఉన్నారు. వారికి చేయూతనిస్తే ఆర్థికంగా బలోపేతం అవుతారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించి బరువు చిన్నారులు తక్కువ బరువుతో 29.6 శాతం మేర ఉన్నారు. ఇంటింటికీ రేషన్ పంపిణీ అంటూ వాహనాలు తీసుకొచ్చారు. వాటి కోసం రూ.2 వేల కోట్లు ఖర్చు పెట్టారు. రేషన్ పంపిణీ చేయడానికి 15 రోజుల పాటు ఇద్దరిని నియమంచి వారికి కూడా జీతం ఇచ్చారు. పంపిణీ పూర్తయ్యాక ఆ వాహనాలు మళ్లీ వేరే పనులకు ఉపయోగించుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో న్యూట్రీ గార్డెన్స్ ఏర్పాటు చేయాలి. క్షేత్రస్థాయికి వెళ్లే అంగన్వాడీ సూపర్ వైజర్లకు టీఏలు అందిస్తాం.

సామాన్యుడికి మెరుగైన వైద్యం అందుబాటులోకి రావాలి. సామాన్యుడు ఖర్చు చేసిన ప్రతి రూపాయికి తగ్గ వైద్యం అందాలి. రాబోయే రోజుల్లో ప్రైవేట్ ఆస్పత్రులతో ప్రభుత్వ ఆస్పత్రులు పోటీపడాలి. ఇది సవాల్ గా తీసుకొని అధికార యంత్రాంగం పనిచేయాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, వసతులు, విశాలమైన స్థలం అన్నీ ఉన్నాయి కాబట్టి ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందించాలి. పాఠశాలల్లో ఎక్కడా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి. ఇప్పటికే రిక్రూట్ మెంట్ కోసం డీఎస్సీ ప్రకటించాం. అవసరమైతే ఎన్ని ఖాళీలున్నాయో అంతే సంఖ్యలో విద్యా వాలంటీర్లను నియమించుకోవాలి.

**రేషన్ బియ్యం డోర్ డెలివరీ పేరుతో అక్రమాలు**

వైసీపీ ప్రభుత్వంలో రేషన్ బియ్యం డోర్ డెలివరీ పేరుతో అక్రమాలకు పాల్పడ్డారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. వైసీపీ నేత ద్వారంపూడి కుటుంబం రేషన్ బియ్యం అక్రమాలపై కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రూ.1800 కోట్లు ప్రభుత్వంతో ఖర్చు పెట్టించి మరీ అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. రేషన్ బియ్యం డోర్ డెలివరీ వాహనాల్లోనే బియ్యం రీ-సైక్లింగ్ చేశారని చెప్పారు. ఒకే కుటుంబంలోని ముగ్గురు పదవులు తెచ్చుకుని.. రేషన్ బియ్యం మాఫియాకు పాల్పడ్డారని ఆరోపించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాల్సి ఉంటుందని చెప్పారు. సోమవారం నాడు ఏపీ సచివాలయంలో కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పలు కీలక విషయాలపై కలెక్టర్లను ప్రశ్నించారు. రేషన్ డిపోల్లో గతంలో రకరకాల నిత్యావసరాలు అందించామని తెలిపారు. వివిధ శాఖలపై ఏ విధంగా వ్యవహరించాలనే అంశంపై చంద్రబాబు కీలక సూచనలు ఇచ్చారు. ధరల నియంత్రణ కోసం ప్రత్యేక జేసీని నియమించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ధాన్యం సేకరణ విషయంలో చాలా కాలంగా ఉన్న విధానం మంచిదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత 48 గంటల్లో డబ్బులు ఇచ్చేలా చూడాలని ఆదేశించారు. గోనె సంచులు కూడా ఇవ్వలేని దుస్థితి ఉండకూడదన్నారు. రైతు సంక్షేమే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. మిల్లెట్లను ప్రమోట్ చేయాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టర్ ద్రవ్యోల్బణం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధరలు పెరగకూడదనే గతంలో రైతు బజార్లు ఏర్పాటు చేశారని చెప్పారు. రైతు బజార్లు ధరల నియంత్రణ వంటి అంశాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు మరో జేసీని పెట్టాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపామని అన్నారు. రజక వర్గాన్ని తొలిసారిగా అసెంబ్లీకి తెచ్చామని వివరించారు. అరకు కాఫీ బ్రాండ్‌ను మరింతగా వర్కవుట్ చేయాలని తెలిపారు. అరకు కాఫీ బ్రాండ్‌ను మరింతగా ప్రమోట్ చేస్తే.. ఎస్టీలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. కుల వృత్తులు చేసుకునే వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని.. వీరికి స్కిల్ డెవలప్మెంట్ అందించాలని ఆదేశించారు. కుల వృత్తుల్లోకి వేర్వేరు కులాలు వారు వచ్చేస్తున్నారని తెలిపారు. బీసీలకు ఎకనామిక్ యాక్టివిటీని లింక్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.





**కేంద్ర ప్రభుత్వ నిధులను జగన్ ప్రభుత్వం డైవర్ట్ చేసింది**

కేంద్ర ప్రభుత్వ నిధులను జగన్ ప్రభుత్వం రూ.3,183 కోట్లు డైవర్ట్ చేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రం ఇవ్వాల్సిన రూ.1,603 కోట్లు ఇవ్వలేదని, దీనిపై కేంద్రం రూ. 28 కోట్లు ఫైన్ వేసిందనిగుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా గృహనిర్మాణ డబ్బులు మరో రూ.500 కోట్లను డైవర్ట్ చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్రం నుంచి రూ. 8 వేలకోట్లు రాకుండా చేసిందని విమర్శించారు. కార్పొరేషన్లు రూ.5వేలు కోట్లు, ఉద్యోగులకు ఇవ్వాల్సింది రూ. 3,500 కోట్లు రాకుండా మాజీ సీఎం జగన్ చేశారని ఆరోపించారు. మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వకపోవడం, డబ్బులు డైవర్ట్ చేయడం, క్లైమ్ చేయకపోవడం వల్ల ప్రజలు చాలా నష్టపోయారని సీఎం చంద్రబాబు అన్నారు.

**సత్య సాయి ట్రస్ట్ విషయంలో కీలక నిర్ణయాలు**

పుట్టపర్తి సత్యసాయి ట్రస్ట్ విషయంలో కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. సత్యసాయిబాబా దగ్గర డబ్బులు లేవు అయితే అనంతపురానికి తాగునీరు అందించాలనే తపన ఉందని చెప్పారు. అందుకే రూ.200 కోట్లు వచ్చాయని గుర్తుచేశారు. ఆ వాటర్ ప్రాజెక్టులను తన డివోటీస్ అయిన ఎల్ అండ్ టీని పెట్టి నిర్వాహణ చేయమని ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వంలో అక్కడ తాగునీరు ఇచ్చేందుకు చేయాల్సిన నిర్వహణకు డబ్బులు ఇవ్వకుండా మూసేశారని అన్నారు. సత్యసాయి ఓ మంచి ఉద్దేశంతో అప్పగించిన ప్రాజెక్టును ఆయన చనిపోతే మెయింటెనెన్స్ చేయకుండా జీతాలు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు తమ ప్రభుత్వం దీని బాధ్యతను చేపట్టి ముందుకు తీసుకువెళ్తుందని అన్నారు. దోమల నివారణకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్, హెల్త్‌లు కోఆర్డినేషన్ చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. వేస్ట్ టూ ఎనర్జీ పవర్ ప్రాంట్ పెట్టి ప్రైవేట్ వారిని గుంటూరు, విశాఖపట్నం నగరాల్లో అట్రాక్ట్ చేశామని చెప్పారు. రూరల్ ఏరియాలో లిక్విడ్ వేస్టు విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో చూడాలని సూచించారు. వేస్టును కలెక్ట్ చేసి ఇచ్చే బాధ్యత కలెక్టర్‌లదేనని, అలా ఇస్తే వారు గార్బేజిని పవర్ కింద మార్చుకుంటామన్నారని తెలిపారు. ఏ మున్సిపాలిటీల్లో చెత్త కనపడకూడదని , రోడ్లు అన్నీ పీపీపీ పద్ధతిలో నిర్వహణకు ఇవ్వాలని సూచించారు. ఎక్కడైనా గుంతలు ఉంటే వారే పూడుస్తారని అన్నారు. అర్బన్ ఏరియాల్లో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఇవ్వాల్సి ఉంటే ఇస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పైప్‌లైన్స్ వేసిన విధానం అన్ ఈవెన్‌గా వేశారన్నారు. జలజీవన్ మిషన్‌లో నిధులు కేంద్రం ఇస్తోందని... దీనిలో ఏపీ చివరిలో ఉందని వెంటనే దీనిపై దృష్టి సారించాలని ఆదేశించారు. దీనిపై టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని పనిచేయాలని సూచించారు. అన్న క్యాంటిన్‌లను సమర్ధంగా నిర్వహించాలని.. దీనికి టీటీడీ మాదిరి డొనేషన్లు వస్తున్నాయని.. వీటికోసం కలెక్టర్లు మరింత ప్రచారం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

**గ్యారెంటీలు ఎలా ఇవ్వగలం..**
**పోర్టుల నిర్మాణంపై సీఎం చంద్రబాబు**

పోర్టుల నిర్మాణం విషయంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ... గత ప్రభుత్వం పోర్టుల నిర్మాణాన్ని ఈపీసీ పద్దతుల్లో చేపట్టిందని తెలిపారు. పోర్టులు నిర్మించే కంపెనీలకు ప్రభుత్వం గ్యారెంటీలు ఎక్కడ ఇవ్వగలదని ప్రశ్నించారు. కానీ పోర్టుల్లో జరుగుతున్న నిర్మాణ పనులను ఆపలేమన్నారు. కాంట్రాక్టర్లను తప్పుచేసి పనులు ఆపేయడం ఈ ప్రభుత్వ విధానం కాదని సీఎం స్పష్టం చేశారు. ఏపీలో ఈవీ వెహికల్స్‌ను ప్రొత్సహించాలని సూచించారు. ఈవీ వాహనాలకు ఛార్జింగ్ కోసం పెద్ద ఎత్తున ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈవీ స్టేషన్ల ఏర్పాటుపై ప్రణాళికలను సీఎంకు సబ్మిట్ చేస్తానని విజయానంద్ చెప్పగా... తనకేం సబ్మిట్ చేయనక్కర్లేదని... ఇంప్లిమెంట్ చేయండని సీఎం ఆదేశించారు.

ఉన్నత విద్యపై..

అలాగే పాఠశాల, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధిపై కలెక్టర్ల సదస్సులో చర్చ జరిగింది. ఆ శాఖ కార్యదర్శులు కోనశశిధర్, సౌరభ్ గౌర్ ఉన్నత విద్యపై సదస్సులో వివరించారు. ఏపీ యువతకు గ్లోబల్ స్థాయి ఉద్యోగాలు లభించేలా నైపుణ్యాభివృద్ధి పెంచాలని సీఎం సూచించారు. గతంలో నాక్ అక్రెడిషన్‌లో ఏపీ యూనివర్సిటీలు టాప్ 10లో ఉండేవని.. ఇప్పుడు నాక్ అక్రిడేషనులో ఒక్కటి కూడా లేకపోవటం శోచనీయమన్నీరు. పాఠ్యాంశాలు కూడా ఎప్పటికప్పుడు మారుతూ ఉండాలన్నిరు. దానిపై కూడా ఎవరికీ ఫోకస్ లేకుండా పోయిందన్నిరు. మన విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో నైపుణ్యాల్ని సంపాదించుకునేలా శిక్షణ ఇవ్వాలన్నారు. అందుకు అనుగుణంగా ఉండే కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. వర్చువల్ వర్కింగ్ కోసం ఓ విధానాన్ని రూపోందించాలని.. దీనిపై ఓ వర్క్ షాప్ చేయాలన్నారు. ఏపీ వర్చువల్ వర్కింగ్ హబ్‌గా మారాలన్నదే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

విద్యాశాఖపై ప్రెజెంటేషన్.. సీఎం చమత్కారం

కలెక్టర్ల సదస్సులో విద్యాశాఖపై ఆ శాఖ ప్రన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. పోస్ట్ లంచ్ సమావేశం కాబట్టి వీలైనంత త్వరగా ముగిస్తానని కోనశశిధర్ అనగా.. ఎవ్వరికీ నిద్ర రాకుండా ప్రజెంటేషన్ ఇవ్వాలని సీఎం చమత్కరించారు. అనంతరం బడిబాట కార్యక్రమాన్ని కోన శశిధర్ వివరించారు. ఏ స్కూల్ అయినా సరే.. పిల్లలు స్కూళ్లకు వచ్చేలా చూడాలని చంద్రబాబు తెలిపారు. పిల్లలు ఎవ్వరూ డ్రాపవుట్ కావడానికి వీలులేదన్నారు. డ్రాపవుట్లు ఉండకుండా కసరత్తు చేస్తామన్న మంత్రి నారా లోకేష్ తెలిపారు. అన్ని రకాల పాఠశాలలు సీబీఎస్సీ పరీక్షలకు పూర్తి స్థాయిలో సన్నద్ధమయ్యేలా కృషి చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

# ఫస్ట్ మీటింగ్‌లోనే ఫుల్ క్లారిటీ..

-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి చేసుకోవచ్చో పవన్ కళ్యాణ్ పూసగుచ్చినట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో గ్రామాలను ఏ విధంగా ఆదర్శంగా తీర్చిదిద్దాలి.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఎలా బలోపేతం చేయాలనేదానిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. అధికారులు ఏ విధంగా ముందుకెళ్లాలి.. తాను నిర్వర్తిస్తున్న శాఖలకు సంబంధించిన ప్రాధాన్యతలను తెలిపారు. గతంలో అధికారుల పనితీరు, ప్రభుత్వం ఎలా ఉండాలంటే ఆంధ్రప్రదేశ్ ఓ రోల్ మోడల్‌గా ఉండేదని.. కానీ గత ఐదేళ్లూ ఎలా ఉండకూడదో అనే దానికి ఆంధ్రప్రదేశ్‌ను ఉదాహరణగా తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఏపీలో పనిచేయాలంటే గతంలో సివిల్ సర్వెంట్ అధికారులు పోటీపడేవారని, గత ఐదేళ్లలో ఏపీలో పనిచేయాలంటూ కొందరు భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసే అధికారుల పనితీరుపై తనకు విశ్వాసం ఉందని.. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని పవన్ అధికారులకు చెప్పారు.

**గ్రామీణ వ్యవస్థ బలోపేతానికి..**

గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసే విషయంలో అధికారులకు కీలక సూచనలు చేశారు. గతంలో ఏ ఒక్కరూ చేయని విధంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని, ప్రజల



భాగస్వామ్యంతో ముందుకెళ్లాలని తెలిపారు. కలెక్టర్ల సదస్సులో పవన్ కళ్యాణ్ తన మంత్రిత్వ శాఖ పరిధిలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనేదానిపైనే ఫోకస్ చేశారు. ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అందిచడం, గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం, ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకోవడంపై పవన్ కళ్యాణ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీచేశారు. తమవైపు నుంచి ఎవైనా తప్పులుంటే వెంటనే సరిదిద్దే ప్రయత్నం చేయాలని చెప్పారు. అదే సమయంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం చర్యలు తప్పవని చెప్పారు. తనకు పరిపాలనా అనుభవం లేకపోయినప్పటవికీ సుదీర్ఘ పాలనా అనుభవం ఉన్న చంద్రబాబును చూసి ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నానని చెప్పడం ద్వారా పరోక్షంగా అధికారులకు పవన్ కళ్యాణ్ కీలక సూచనలు చేసినట్లైంది. అధికారులు తాము ఐఏఎస్, ఐపీఎస్‌లం కాబట్టి.. అన్ని విషయాలు తమకు తెలుసని భావించవద్దని, ఎప్పటికప్పుడు సీనియర్లు, అనుభవజ్ఞుల నుంచి కొత్త విషయాలు నేర్చుకోవాలనే సందేశాన్నిచ్చారు. కలెక్టర్ల సదస్సులో పవన్ ప్రసంగం విన్న తర్వాత రాష్ట్ర అభివృద్ధి కోసం తాను పరుగులు పెడతానని, తనతో పాటు అధికారులు పరుగులు పెట్టాలని పరోక్షంగా చెప్పినట్లు అర్థం చేసుకోవచ్చు.

**లక్ష్యాలు ఇవే..**

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని పవన్ కళ్యాణ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిలో భాగంగా ఉపాధి హామీ పథకంపై 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించాలని, దీనికోసం ఐదు కోట్ల 40 లక్షల కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని టార్గెట్గా పెట్టుకున్నట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. గ్రామాల్లో రహదారుల రిపేర్లు, కొత్త రహదారుల నిర్మాణంపై తన మంత్రిత్వ శాఖ లక్ష్యాలను పవన్ కళ్యాణ్ కలెక్టర్ల సదస్సులో స్పష్టం చేశారు.

## మొక్కలు నాటే కార్యక్రమం బాధ్యత పవన్‌దే

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలి. ఒకేసారి 5నుంచి 10లక్షల మ్నొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టాలి. దీనికి డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ బాధ్యతలు తీసుకోవాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా హైదరాబాద్‌లో భారీఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం. అటవీ సంపద పెంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో మనమందరం వనభోజనానికి వెళ్దాం.

ఫుడ్ హ్యాబిట్స్ మారుతుంటే ప్రొడెక్షన్ హ్యాబిట్స్ కూడా మార్చుకోవాలి. 20లక్షల హెక్టారుల్లో 20లక్షల మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం దిశగా ముందుకు వెళ్తున్నాం. హై ప్రోటీన్ ప్యాడీకి మార్కెట్‌లో డిమాండ్ ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు వ్యవహరించాలి. ఎక్కడికక్కడ భూసార పరీక్షలు చేయాలి. ప్రతి రంగంలోనూ సాంకేతికతను ఉపయోగించుకోవాలి. గత ప్రభుత్వ విధానాల వల్ల ఫైబర్ నెట్ పరిస్థితి ఏంటో తెలియడం లేదు. సీసీ కెమెరాలు ఎక్కడెక్కడ ఉన్నాయో క్లారిటీ లేదు" అని చెప్పారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఉండే రూల్స్... మాకు ఇవ్వాల్సిందే..

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. సచివాలయ ఉద్యోగులకు ప్రొబేషన్ డిక్లరేషన్ ఆలస్యంగా చేసినందువలన రావలసిన బకాయిల్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సచివాలయ ఉద్యోగులకు ప్రొబేషన్ డిక్లరేషన్ అయిన నాటి నుంచి జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ కల్పించాలన్నారు.

సచివాలయ ఉద్యోగులకు పదోన్నతి ఛానల్ క్రియేట్ చేసి, పదోన్నతులు కల్పించాలని అన్నారు. సచివాలయ ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలని.. సచివాలయ ఉద్యోగులకు ఏకరూప దుస్తులు(యూనిఫామ్) విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తున్న రూల్స్ అన్నీ కూడా, సచివాలయ ఉద్యోగులకు కచ్చితంగా వర్తించేలా చూడాలని.. సమస్యలపై, ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ వేసి, సమస్యలన్నీ వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోటేశ్వరరావు వినతి చేశారు.

## ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం

-మొదటిపేజీ తరువాయి

ఆర్డర్ లేదని, శాంతి భద్రతలు లేవని విమర్శించారు. 60 రోజులు నిండినా ఇంకా రక్త దాహం తీరలేదని పేర్ని నాని విమర్శలు చేశారు.

## టీడీపీకి దగ్గరవుతున్న వామపక్షాలు

**విజయవాడ :** చంద్రబాబు నాయుడు పూర్వాశ్రమం కాంగ్రెస్ పార్టీ. ఆ పార్టీ ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు.1979 ఎన్నికల్లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచారు.ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా కూడా వ్యవహరించారు. అటు తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరారు. అంచలంచెలుగా ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు. టిడిపి అధినేతగా సుదీర్ఘకాలం వ్యవహరిస్తూ వచ్చారు.అయితే ఈ కాంగ్రెస్ ద్వారా అయితే రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు.. అదే పార్టీని విభేదించారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీకి చంద్రబాబు రాజకీయ ప్రత్యర్థిగా మారారు.కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో ఇండియా కూటమిగా ఉంది. వ్యతిరేక కూటమి అయిన ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నారు. అయినా సరే కాంగ్రెస్ పార్టీలో చంద్రబాబు పట్ల సాఫ్ట్ కార్నర్ కనిపిస్తోంది. దీనికి జగన్ వైఖరి కారణం. గత ఐదేళ్లుగా జగన్ అనుసరించిన విధానాలతో.. చంద్రబాబు బెటర్ అన్న ఆలోచనలోకి వచ్చారు కాంగ్రెస్ నేతలు. ఏపీలో ప్రస్తుతం కూటమిని వ్యతిరేకిస్తోంది కేవలం వైసీపీ మాత్రమే. మిగిలిన అన్ని రాజకీయ పక్షాలు సానుకూలంగానే ఉన్నాయి. ఇది ముమ్మాటికీ చంద్రబాబుకు కలిసొచ్చే కాలమే. గతంలో ప్రజల్లోనే చంద్రబాబుపై ఒక రకమైన వ్యతిరేక భావన ఉండేది. కానీ ఐదేళ్ల వైసిపి పాలన చూసేసరికి చంద్రబాబు లో ఉన్న పాలనా దక్షత బయటపడింది. మిగతా రాజకీయ పార్టీల్లో సైతం చంద్రబాబు పట్ల ఉన్న అభిప్రాయం మారింది. వామపక్షాలు టిడిపి కూటమి పాలన సవ్యంగా సాగాలని కోరుకుంటున్నాయి. నేరుగా ఆ పార్టీల నేతలు చంద్రబాబును కలిసి అభినందనలు కూడా తెలిపారు. సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చారు. గత ఐదేళ్లుగా జగన్ తమను దగ్గరకు కూడా రానివ్వలేని విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే తమను పిలిచి వినతి పత్రాలు తీసుకోవడానికి వారు ఆహ్వానిస్తున్నారు. పిసిసి మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు రఘువీరారెడ్డి చంద్రబాబు పాలనను మెచ్చుకున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో రఘువీరారెడ్డి సీనియర్ మంత్రి. చంద్రబాబును వ్యతిరేకించే నేత కూడా. చిరకాల ప్రత్యర్థిగా కూడా నిలిచారు. అటువంటిదిసీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గ మడకశిరలో పర్యటించగా అభినందనలు తెలిపారు. ఎటువంటి ఆర్భాటం చేయకుండా, జన సమీకరణ లేకుండా సమావేశం నిర్వహించారని మెచ్చుకున్నారు. మడకశిర అభివృద్ధికి అవసరమైన శక్తియుక్తులను చంద్రబాబుకు ఆ భగవంతుడు కల్పించాలని కోరారు రఘువీరారెడ్డి. ఆయనచేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయిచిరకాలం చంద్రబాబును వ్యతిరేకించింది కాంగ్రెస్ పార్టీ. కానీ తొలిసారిగా 2018లో కాంగ్రెస్ పార్టీతో జత కలిసింది టిడిపి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేశాయి. కానీ ప్రతికూల ఫలితాలు వచ్చాయి. బిజెపితో విభేదించి 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ కు స్నేహ హస్తం అందించారు చంద్రబాబు. కానీ ఆ ప్రయోగం ఫలించలేదు. వికటించింది కూడా. అటు తరువాత కాంగ్రెస్ నుంచి జారుకున్నారు చంద్రబాబు. ఏపీలో బిజెపితో పొత్తు పెట్టుకున్నారు. కేంద్రంలో ఎన్డీఏలో చేరారు. అయినా సరే కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు పట్ల వ్యతిరేక భావన ఏర్పరచుకోలేదు.చంద్రబాబు విషయంలో ఈ తరహా సానుకూల వాతావరణం రావడానికి మాత్రం ముమ్మాటికి జగనే కారణం. కనీసం ఒక రాజకీయ పార్టీలుగా కాంగ్రెస్ తో పాటు వామపక్షాలను గౌరవించలేదు. 2014లోప్రతిపక్షంలో ఉన్న వైసిపి.. తోటిపక్షాలుగా కాంగ్రెస్, వామపక్షాలను కలుపుకు వెళ్లే ప్రయత్నం చేయలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత సైతం.. గౌరవించిన దాఖలాలు లేవు. కాంగ్రెస్ పార్టీని పురుగు కంటే హీనంగా చూశారు. వామపక్షాల ఉద్యమాలను అణచివేశారు. అందుకే ఇప్పుడు తమకు ప్రత్యర్థి అయిన బిజెపి కూటమిలో ఉన్నా.. చంద్రబాబును ఆ రెండు పార్టీలు గౌరవించడానికి అదే కారణం.

## ఆగస్టు 15 నుంచి 3 పథకాలు...

ఏపీలో కూటమి ప్రభుత్వం ఆర్భాటాలకు పోవడం లేదు.అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ పాలనపై దృష్టి పెట్టారు.మంత్రుల సైతం తమ శాఖలపై పట్టు పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.అమరావతి రాజధాని నిర్మాణం పై సైతం చంద్రబాబు దృష్టి పెట్టారు.కేంద్రం నుంచి 15 వేల కోట్ల రూపాయలు సాయం పొందగలిగారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు సైతం వేగవంతం అవుతున్నాయి. అదే సమయంలో రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు కేంద్ర ప్రత్యేక నిధులు ప్రకటించింది.అక్కడ సైతం మౌలిక వసతుల కల్పనకు సంబంధించి పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. అన్నీ బాగానే ఉన్నా.. సంక్షేమ పథకాల విషయంలో మాత్రం ఆశించిన స్థాయిలో ప్రకటనలు రావడం లేదు.ఈ తరుణంలో ఒక ప్రచారం అయితే జరుగుతోంది.ఆగస్టు 15 నుంచి మూడు కీలక పథకాలకు సంబంధించి అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.అన్న క్యాంటీన్ల ప్రారంభం,అమ్మకు వందనం,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.. ఈ మూడు పథకాలకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తోంది. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కసరత్తు చేస్తున్నారు. సీఎం గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చంద్రబాబు కీలకమైన ఐదు ఫైళ్లపై సంతకాలు చేశారు. ఇప్పటికే పింఛన్ల పెంపును అమలు చేసి చూపించారు. డీఎస్సీ పోస్టులు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి అనుకున్నది సాధించారు. ఇప్పుడు కీలకమైన మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం పథకాలను ప్రకటించి అనుకున్న హామీలను నెరవేర్చిన ఘనతను అందుకోనున్నట్లు తెలుస్తోంది.2014 టిడిపి అధికారంలోకి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 183 అన్న క్యాంటీన్లను ప్రారంభించింది. ముఖ్యంగా నగరాలతో పాటు పట్టణాల్లో క్యాంటీన్లు సక్సెస్ అయ్యాయి. ఐదు రూపాయలకే భోజనం తో పాటు అల్పాహారం అందించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్లు నిలిచిపోయాయి. ఆ భవనాలు సైతం మూలకు చేరాయి.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జిల్లా కలెక్టర్, ఎస్పీకి దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబునాయుడు



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఆగస్టు 5)
అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ఎస్పీలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం అమరావతి సచివాలయంలో ప్రత్యేక కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, (తరువాయి 4లో...)

# వాలంటీర్లూ.. అపోహలొద్దు!

## ఇచ్చిన మాటకు ఎన్డీయే కట్టుబడే ఉంది

## మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 5)
వాలంటీర్ల వ్యవస్థపై తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడే ఉందని సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. వాలంటీర్ల వ్యవస్థను ఎన్డీయే ప్రభుత్వం రద్దు చేయనున్నట్టు ప్రచారంలోకి వస్తున్న కథనాలను ఖండిస్తూ సోమవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. వాలంటీర్ల భవిష్యత్ విషయంలో ఎన్డీయే ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరి స్తుందని మంత్రి ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన ఉద్యోగ భద్రత హామీ, మేనిఫెస్టోలో పొందుపర్చిన అంశాల విషయంలో తెలుగుదేశం పార్టీ వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. వాలంటీర్లు తమ భవిష్యత్‌పట్ల ఎలాంటి భయాందోళనలకూ గురికావాల్సిన పని లేదన్నారు. భయాందోళనలకు గురిచేసే ఎలాంటి తప్పుడు కథనాలనూ వాలంటీర్లు నమ్మవద్దని, కుట్రపూరిత కథనాలతో ఎన్డీయే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేసే దుష్ట చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ సేవల ముసుగువేసి.. వాలంటీర్ వ్యవస్థను రాజకీయంగా వాడుకున్నది వైసీపీ పాలకులేనని దుయ్యబట్టారు. ఏడాది కాలంగా వాలంటీర్ సేవలను రెన్యువల్ చేయకుండా దగా చేసిన గత పాలకులు.. ఇప్పుడు వాలంటీర్ల భవిష్యత్‌నూ దెబ్బకొట్టేందుకు నిరాధార, కుట్రపూరిత కథనాలను ప్రచారంలోకి తేవడం దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. అంతేకాదు, ఎన్నికల సమయంలో వైసీపీ రాజకీయ ప్రయోజనాల కోసం వాలంటీర్లచేత బలవంతంగా రాజీనామలు చేయించి దగా చేసిన విషయాన్ని ఇక్కడ మర్చిపోకూడదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనేక విధాలుగా వాలంటీర్ వ్యవస్థకు హామీలిచ్చినా.. వైసీపీ పాలకులు మాయచేసి, రెచ్చగొట్టి రాజీనా మాలు చేయించి.. వాలంటీర్ల భవిష్యత్‌ను అయోమయంలోకి నెట్టడం వెనుక గత పాలకుల కుట్ర దాగి ఉందన్న విషయాన్ని వాలంటీర్లు గ్రహించాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడివుండే తెలుగుదేశం పార్టీ వాలంటీర్లకు ఎలాంటి అన్యాయం చేయదం టూనే, ప్రజా ప్రభుత్వంపై అక్కసుతో వైసీపీ పార్టీ ప్రచారంలోకి తెస్తున్న నిరాధార కథనాలు నమ్మి వాలంటీర్లు భయాందోళనలకు గురికావొద్దని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లాలో క్రీడలను అభివృద్ధి చేస్తాం



## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

### ఇందుకూరుపేటలో మార్మోగిన కబడ్డీ..కబడ్డీ..కబడ్డీ

### మైదానం అభివృద్ధికి కృషి చేస్తాం

### క్రీడల అభివృద్ధికి శాయశక్తులా పనిచేస్తాం

### ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లు

### భారీగా తరలివచ్చిన క్రీడాభిమానులు, గ్రామస్థులు

### మెన్స్ విభాగం ఫైనల్‌లో ప్రకాశం జట్టు, మహిళల విభాగంలో విజయనగరం జట్టు గెలుపు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 5)
కబడ్డీ...కబడ్డీ.. కబడ్డీ అంటూ మొదలైన పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. నువ్వా.. నేనా అన్న రీతిలో ప్రతి క్షణం విజయం జట్ల మధ్య దోబూచులాడింది. ఇందుకూరు పేట మండల కేంద్రంలోని ఎం.కే.ఆర్ హైస్కూల్ మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న 11వ ఆంధ్ర రాష్ట్ర బీచ్ కబడ్డీ పోటీలు ఆద్యంతం అద్భుతంగా సాగాయి. ఆదివారం ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథులుగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత ఇందుకూరుపేటకు చేరుకున్న ఎంపీ వేమిరెడ్డికి నాయకులు, కార్యకర్తలు, క్రీడాభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం నుంచి ప్రచార రథంపై ఎక్కి అభివాదం చేస్తూ.. ముందుకు సాగారు. క్రీడాకారుల మార్చ్‌ఫాస్ట్ నడుమ భారీ జన సందోహం మధ్య, పూల వర్షం మధ్య ఎం.కే.ఆర్ హైస్కూల్ మైదానానికి చేరుకున్న ఎంపీ గారికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వివిధ జిల్లాల క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వేదికపై నుంచి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు మాట్లాడుతూ... ఇందుకూరుపేటలో ఈ రోజు ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందని చెప్పారు. ఎక్కడ చూసినా కబడ్డీ... కబడ్డీ.. కబడ్డీ అనే మాటలే వినిపిస్తున్నాయన్నారు. 11వ ఆంధ్ర రాష్ట్ర బీచ్ కబడ్డీ పోటీలకు చాలా ఆదరణ వచ్చిందటే ప్రజలే కారణమని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి 13 జిల్లాల నుంచి 13 మెన్, 13 ఉమెన్ టీంలు పోటీ పడ్డాయని, వారందరికీ అభినందనలు తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిపోయిన వారు బాధపడాల్సిన అవసరం లేదన్నారు. మళ్లీ అవకాశాలు (తరువాయి 4లో...)

# పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యం

## గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలలో దయాలసిస్ సెంటర్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 5)
గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డయాలసిస్ సెంటర్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి డయాలసిస్ సెంటర్‌ని పరిశీలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన గిద్దలూరు ప్రాంతంలో మెరుగైన వైద్య సదుపాయాలు లేకపోవడాన్ని గుర్తించి, డయాలసిస్ సెంటర్‌ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో డయాలసిస్ రోగులు డయాలసిస్ చేయించుకోవాలంటే మార్కాపురం, నంద్యాల వెళ్లవలసిన పరిస్థితి ఉండేదని అన్నారు. అలానే గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిని వందల పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని (తరువాయి 4లో...)

# గుండ్లకమ్మ ప్రాజెక్టుపై మంత్రులు నిమ్మల, గొట్టిపాటి సమీక్ష

### సమీక్షలో పాల్గొన్న నీటి పారుదల శాఖా మంత్రి నిమ్మల

### జిల్లా మంత్రి గొట్టిపాటి రవి కుమార్

### సచివాలయంలోని కలెక్టర్ల సమావేశంలో రివ్యూ



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 5)
ప్రకాశం జిల్లా ప్రజల వరప్రదాయని గుండ్లకమ్మ ప్రాజెక్ట్ పై నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష చేపట్టారు. జిల్లా మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌తో కలిసి గుండ్లకమ్మ ప్రాజెక్ట్ పై మంత్రి రామా నాయుడు సమీక్షించారు. అమరావతిలోని ఏపీ సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో మంత్రులు ఇరువురు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై చేపట్టిన సమీక్షలో భాగంగా గుండ్లకమ్మ ప్రాజెక్ట్ స్థితిగతుల గురించి మంత్రు లు వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ప్రాజెక్టు గేట్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ప్రాజెక్టును పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చి సాగు నీటిని అందించేందుకు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 5)
అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం అమరావతి సచివాలయంలో నిర్వహించిన ప్రత్యేక కాన్ఫరెన్స్‌హాల్లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, పథకాలు, క్షేత్రస్థాయిలో వాటి అమలు తదితర అంశాలపై కలెక్టర్లకు ఆయన దిశా నిర్దేశం చేశారు. వివిధ అంశాల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. (తరువాయి 4లో...)





## జిల్లా కలెక్టర్, ఎస్పీకి దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబునాయుడు



ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, పథకాలు, క్షేత్రస్థాయిలో వాటి అమలు, శాంతి భద్రతలు తదితర అంశాలపై కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ అంశాల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం విందు సమయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ప్రత్యేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట మంతీ నిర్వహించారు.

## ప్రభుత్వ పథకాలపై దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి



మరోవైపు జిల్లా కేంద్రం నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతోపాటు డి.ఆర్. ఓ.విశ్వేశ్వరరావు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూడా ప్రకాశం భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిరుద్యోగుల తొలగింపులు వెంటనే ఆపాలి

### సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 5)**

జిల్లాలోని అంగన్వాడీ, ఆశ, వివోఏ, మధ్యాహ్న భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్, స్కూల్ స్వీపర్స్ వివిధ కాంట్రాక్ట్ కార్మికులగా పనిచేస్తున్న ఉద్యోగులను కార్మికులను రాష్ట్ర ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కారణాలతో తొలగింపులు కార్యక్రమం ప్రారంభించింది. ఈ తొలగింపులు వెంటనే ఆపాలని కలెక్టర్ ఆఫీస్ వద్ద సిఐటి యు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అధ్యక్షత వహించి ధర్నా కార్యక్రమాన్ని నడపడం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలు పథకాల్లో నియమించబడి రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తున్న స్కీము వర్కర్లు నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించలేక పోతుంది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజకీయ కారణాలతో వేధింపులకు గురవుతున్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వ అధికారంలోకివచ్చిన తర్వాత ఈ వర్కర్లపై వేధింపులు పెరిగాయి. అధికార పార్టీ గ్రామ మండల నాయకులు మధ్యాహ్న భోజనం స్కూల్ స్వీపర్స్ వీవోఏ ఫీల్డ్ అసిస్టెంట్లు మున్సిపల్ గ్రామ పంచాయతీ స్వచ్ఛభారత్ అంగన్వాడి ఆశా వర్కర్లను స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. విధులకు ఆటంకాలు కల్పించడం చేస్తున్నారు. గ్రామ మండల నాయకులకు వత్తాసుతో శాసనసభ్యులు మండల స్థాయి అధికా రులకు సిఫార్సు లేఖలు ఇవ్వడంతో వారి ఆగడాలు ఇంకా తీవ్ర మయ్యాయి. జిల్లాలోని మండల స్థాయి అధికారులు కనీస నిబంధనలను పాటించకుండా వివోలను 300 మంది , మధ్యాహ్న భోజన కార్మికులను 375 మంది, స్కూల్ స్వీపర్సు 50 మంది , ఫీల్డ్ అసిస్టెంట్లు 200 మంది, మున్సిపల్ కార్మికులు వందమంది ,స్వచ్ఛ భారత్ కార్మికులు 15 మంది , గ్రామపంచాయతీ 25 మంది , కార్మికులను ఈపాటికి తొలగించారు .ప్రభుత్వ జీవోలుకు అనుకూలంగా అంగన్వాడి హెల్పర్‌కు ఇచ్చిన ప్రమోషన్లు ఒంగోలు ప్రాజెక్టులు అధికారులు వెనక్కి తీసుకోవడం జరిగింది. నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ధర్నాలో కోరడమైనది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి , సిఐటియు నాయకులు పి కల్పన , టి రాము, పి. ఆంజనేయులు, డి మహేష్, సుబ్బారావు, సుబ్బమ్మ, బసవ పున్నయ్య, అన్వర్, ఆర్ మాలకొండయ్య, ఆనంద్, తంబి శ్రీనివాసులు, వి మోజస్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యం





ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి మన ప్రాంతాల సమస్యలను తీసుకువెళ్లి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు, డాక్టర్ ఆదాం, గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, పట్టణ కౌన్సిలర్లు, ఎన్డీయే కూటమి శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో క్రీడలను అభివృద్ధి చేస్తాం





వస్తాయని, వాటిని ఉపయోగించుకుని గెలుపు సాధించాలని సూచించారు. ప్రస్తుతం ఫైనల్ మ్యాచ్ ఆడుతున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ ఆడినవారు రాష్ట్రస్థాయిలో, దేశస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

**మైదానం అభివృద్ధికి కృషి చేస్తాం**

రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ పోటీలను అన్నీ తానై నిర్వహించిన నిర్వాహకులను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. ముందుండి నడిపిస్తున్న దువ్వూరు కల్యాణ్‌రెడ్డిని, కమలాకర్‌రెడ్డిని, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పముజుల రవి, పవన్‌రెడ్డి, రమేష్ నాయుడు, విజయ్‌కుమార్, ఇతర సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గ్రామీణ స్థాయి క్రీడ అయిన కబడ్డీని ఇంకా ప్రోత్సహించాలని కోరారు. అలాగే ఇందుకూరుపేటలో హైస్కూల్ పక్కన 6.1 ఎకరాల మైదానాన్ని అభివృద్ధి చేయడంపై ఇందుకూరుపేట వాసుల నుంచి వినతిపత్రం వచ్చిందన్నారు. ఇందులో ట్రాక్, మినీ ఇండోర్ స్టేడియం, వాలీబాల్ కోర్టులు, షటిల్ కోర్టులు, ఇతర వసతులు కల్పించాలని కోరినట్లు చెప్పారు. ఈ గ్రౌండ్‌ను ప్రభుత్వ నామ్స్ ప్రకారం అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ప్రకటించారు. దాంతో మైదానంలో హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లాలో క్రీడల అభివృద్ధికి తమ పరిధిలో తప్పకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకుని ఫైనల్ మ్యాచ్‌లను అట్టహాసంగా ప్రారంభించారు. మెన్స్ విభాగంలో నెల్లూరు, ప్రకాశం జట్లు తలపడగా, ఉమెన్స్ విభాగంలో విజయనగరం, కృష్ణా జిల్లా జట్లు పోటీ పడ్డాయి. ఉత్కంఠగా సాగిన ఈ ఫైనల్స్‌లో మెన్స్ లో ప్రకాశం జట్టు, ఉమెన్స్ విభాగంలో విజయనగరం జట్లు విజేతలుగా నిలిచారు. వీరికి ఎంపీ వేమిరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.

ఉమ్మడి 13 జిల్లాల నుంచి మెన్స్, ఉమెన్స్ రాష్ట్రస్థాయి జట్లను ప్రకటించారు. వీరు జాతీయస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. అట్టహాసంగా సాగిన ఈ కార్యక్రమంలో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్, మన్నెం సతీష్, డీఎస్‌డీవో యతిరాజ్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి గురుప్రసాద్, టీడీపీ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కాటంరెడ్డి రవీంద్ర రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, సీవీ సుబ్రహ్మణ్యం, నాగార్జున నాయుడు, కైలాసం ఆదిశేషారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గుడి హరిరెడ్డి, పీఎల్ రావు, చెంచు కిషోర్ యాదవ్, కూకాటి వెంకటేశ్వర్లు, సుధాకర్, కోవూరు మండలాధ్యక్షులు మల్లారెడ్డి, బుచ్చి నాయకులు సూరా శ్రీనివాసులు రెడ్డి, ఇతర మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులను అక్కున చేర్చుకుంటున్న మహేర్ సంస్థ

## పలు రాష్ట్రాల్లో విస్తరించిన మహేర్ సంస్థ







**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఆగస్టు 5)**

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మొలకలపూడి గ్రామంలో నూతనంగా ఏర్పరచబడ్డ మాహేర్ సంస్థ నూతన జీవితానికి నాంది అనే నినాదంతో ఎంతోమంది నిరాశ్రయులను, వికలాంగులను, వృద్ధులను, అక్కును చేర్చుకుని వాళ్లకు మేమున్నాం అనే ధైర్యం ఇస్తూ వాళ్ళ నూతన జీవితానికి నాంది పలుకుతుంది మహేర్ సంస్థ. ఈ సంస్థ అనేక రాష్ట్రాల్లో ఏర్పడి అనేక మంది నిరాశ్రయులకు ధైర్యం ఇస్తూ అనాధ పిల్లలను అక్కున చేర్చుకొని వాళ్ల నూతన జీవిత మార్గంలో కొత్త వరవడిలు నేర్పిస్తూ ధైర్యాన్ని నింపుతుంది మహేష్ సంస్థ. ఈ మాహేర్ సంస్థ స్థాపించిన 27 ఏళ్ల నుంచి సుమారు 4000 మంది అనాధ పిల్లలు వారి విద్య అభ్యాసం పూర్తి చేసుకుని మంచి జీవితం గడుపుతున్నారు. సుమారు 5000 మంది మహిళలు సమాజంలో బ్రతకడానికి మహేర్ సంస్థ ఎంతగానో దోహదపడింది. యు ఈజ్ మై రిలీజియన్ అనే శ్లోకాన్ని ఆధారంగా చేసుకుని లూసీ కురియన్ ఈ సమాజాన్ని స్థాపించ తలచారు. ఈ శ్లోకాన్ని ఆధారంగా చేసుకుని ఎంతోమంది యువకులు మాహేర్ ఆశ్రమంలో సేవ చేయడానికి ముందుకు వస్తున్నారు. అదేవిధంగా మనుష లమైన మనం సాటి మనిషికి సహాయం చేయడానికి , మనం చేస్తున్న పనులను ప్రోత్సహించాలి. ఈ మాహేర్ సంస్థను లూసి కొరియన్ 1995 సంవత్సరంలో స్థాపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రమా ట్రస్ట్ ఫౌండర్, డైరెక్టర్ పున్నేపల్లి సుబ్రహ్మణ్యం, చిట్టమూరు ఎస్సై బలరామయ్య, సర్పంచ్ లైలావతమ్మ, ఎక్స్ పిఏసిఎస్ ప్రెసిడెంట్ రాజగోపాల్ రెడ్డి , మొలకలపూడి గ్రామ పెద్దలు, మత పెద్దలు, గ్రామస్తులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## రూ.12 కోట్ల నిధులతో సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి

### మాజీ ఎంపీ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఆగస్టు 5)**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని మాజీ ఎంపీ తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. 2014-19 సమయంలో నారా చంద్రబాబు నాయుడు 24 వేల కిలోమీటర్లు దాదాపు 9వేల కోట్లతో సీసీ రోడ్స్ వేశారని,2019-24 వరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కనీసం ఒక్క మీటర్ కూడా సిసి రోడ్డు వేయలేదని నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఒక్కో మండలానికి రెండు కోట్ల చొప్పున మొత్తం 12 కోట్ల నిధులతో సిసి రోడ్లు సిసి డ్రైన్స్, మౌలిక వసతులతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. మత్స్యకారులకు జీవనాధారం పులికాట్ సరస్సు పూడిక తీసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జిల్లా కలెక్టర్ 179 కోట్లు మంజూరు చేశారని, త్వరలో పులికాట్ సరస్సు పూడిక తీసే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అటు అభివృద్ధి ఇటు సంక్షేమం, సూపర్ 6 పథకాలు అమలు చేస్తూ, రాష్ట్రంలో శాంతియుత అన్నదాతల ప్రభుత్వం కొనసాగుతుందని తెలిపారు.

## తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, ఆగస్టు 5)**

పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు తాగించడం ద్వారా బిడ్డ ఆరోగ్యంవంతంగా పెరుగుతుందని, తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా అని అంగన్వాడి సిడిపిఓ సుశీల దేవి తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మార్కాపురం పట్టణంలోని సాయిబాబా మందిర్ ఏరియా లో ఉన్న అంగన్వాడి సెంటర్ 45 నందు బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు తాగించడం వలన బిడ్డ పెరుగుదలకు అవి ఎంతగానో ఉపయోగపడతాయని, తప్పనిసరిగా తల్లిపాలను తాగించాలని తద్వారా తల్లికి పాల ఉత్పత్తి జరుగుతుందని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యు చంద్రావతి, సీడీపీవో సుశీల దేవి, సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు జేబీనా, సుల్తానా, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు హాజరయ్యారు.

## వరదయ్యపాలెం మండల తహాశీల్దార్‌గా పి రాజశేఖర్



**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 5)**

వరదయ్యపాలెం మండల నూతన తహాశీల్దార్ రాజశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వరదయ్యపాలెం మండలంలో రీ సర్వే డిప్యూటి తహసీల్దార్‌గా విధులు నిర్వహించి ఎన్నికల సమయంలో తహసీల్దార్‌గా పదోన్నతి లభించి అనంతపురంకి వెళ్లారు. అక్కడ విధులు నిర్వహించిన ఎన్నికలు అనంతరం వరదయ్యపాలెం తహాశీల్దార్‌గా వచ్చారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ మండలములోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం, ఆదాయం ధ్రువపత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువచేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. అనంతరం వీఆర్వోలు వీఆర్ఏ రెవెన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమవిధులు పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు,వీఆర్ఏలు నూతన తహాశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యవసాయ రంగం నుంచి కార్పొరేట్లను తరిమికొట్టండి

- బడా కంపెనీల నుండి వ్యవసాయాన్ని కాపాడండి
- రైతు, రైతు కూలీ, పేద ప్రజల ద్రోహి మోడీ
- కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల నుండి దేశాన్ని కాపాడుకుందాం
- తెల్ల దొరలను మించిన నల్ల దొరల దోపిడి
- ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరిగే క్విట్ కార్పొరేట్ ఉద్యమాన్ని జయప్రదం చేయండి
- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 5)

దేశంలో సంపద సృష్టికర్తలైన రైతులు, వ్యవసాయ కూలీల శ్రమను దోపిడీ చేస్తూ కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల తొమ్మిదవ తేదీన రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్విట్ కార్పోరేట్ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఎల్బీజీ భవన్ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి జిల్లా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ 2019లో రెండోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కఠినంగా అమలు చేస్తుందన్నారు. రాజ్యాంగ విలువలకు తిలోద కాలు ఇచ్చింది అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 38,39 ల ప్రకారం దేశ సంపద దేశంలోని ప్రజలకు విద్య, వైద్య, ఉపాధి కల్పనకు వినియోగించవలసి ఉండగా అందుకు విరుద్ధంగా ఆ సంపదను కొద్దిమంది బడా కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళుతుందన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ప్రత్యక్ష పనులను దేశంలో 30% నుండి 20 శాతానికి తగ్గించారన్నారు. దీంతో ఏడాదికి కార్పొరేట్ శక్తులకు రూ. 1 లక్ష 45 వేలు కోట్లు ఆదాయం మిగులుతుండగా, ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుం దన్నారు. పేదలు, సామాన్య ప్రజలు, ఉద్యోగ కార్మికులు బ్యాంకులలో దాచుకున్న సొమ్మును నిలువనా కార్పొరేట్ శక్తులకు రుణం ఇచ్చేలా మోడీ ప్రభుత్వం తలుపులు బార్లా తెరిచారు అన్నారు. రుణాలు తీసుకున్న కార్పొరేట్ శక్తులు తాము కట్టగలిగే స్థితిలో ఉన్న రుణాలు చెల్లించలేమని, దివాళ తీశామని చేతులెత్తి వేస్తే వాటిని రద్దు చేసేందుకు మోడీ ప్రభుత్వం అత్యుత్సాహం చూపిందన్నారు. ఏడాది తిరగకుండానే ఎగవేసిన వారికే తిరిగి మళ్ళీ రుణాలు ఇచ్చేలా అన్ని రకాల వసతులు కల్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రకారంగా గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం రూ.11 లక్షల కోట్లు ప్రజా ధనాన్ని దోచిపెట్టిం దన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో కార్పొరేట్ శక్తులకు పన్నుల రాయితీ ద్వారాను , దివాలా ప్రకటనల ద్వారా రద్దు చేసిన మొత్తం రూ.25.50 లక్షల కోట్లు దేశ సంపదను కొల్లగొట్టారు అన్నారు. బ్రిటిష్ పాలనలో కన్నా ప్రస్తుతం దేశంలో ఆర్థిక అసమా నతలు హెచ్చు స్థాయిలో ఉన్నాయని ఈపాటికి పలు నివేదికలు పేర్కొన్నాయి అన్నారు. 70 కోట్ల భారతీయులు సంపద కేవలం 21 మంది కోటీశ్వరుల సంపద కన్నా తక్కువగా ఉండటం గమనార్హం అన్నారు. అతి తక్కువ ఆదాయం పొందుతూ ఉన్న 70 కోట్ల మంది ప్రజలకు దేశ సంపదలో మూడు శాతం వాటా, జాతీయాదాయంలో 13 శాతం ఉంటున్నప్పటికీ, జీఎస్టి కి 64% నుండి జమ అవుతుం దన్నారు. అధిక ఆదాయం ఉన్న పది శాతం ధనవంతుల వద్ద దేశ సంపదలో 77%, జాతీయ ఆదాయంలో 57% ఉండగా, వారి నుండి కేవలం జీఎస్టీ లో మూడు శాతం మాత్రమే జమ అవుతుందన్నారు. 2014లో ముకేశ్ అంబానీ సంపద రూ. 1.42 లక్షల కోట్లు నుంచి 2024 నాటికి రూ. తొమ్మిది లక్షల కోట్లు పెరిగింది అన్నారు. అలాగే గౌతమ్ ఆదాని ఆదాయం గత పది సంవత్సరాల కాలంలో రూ. 43, 300 కోట్ల నుండి రూ. 6.56 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. ధనవంతులపై పన్ను రేట్లు తగ్గించడమే కాకుండా కొద్దిస్థాయిలో సంపద పనులు 2015 లో అరుణ్ జైట్లి పూర్తిగా రద్దు చేశారన్నారు. దీనిని బట్టి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తుందో అర్థమవుతుందన్నారు. ప్రజా దోపిడీనే లక్ష్యంగా పాలన సాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి, ప్రజా సొమ్మును అప్పనంగా దోచుకుంటున్న కార్పొరేట్ శక్తుల దోపిడీ విధానాన్ని వ్యతిరేకిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈనెల 9న నిర్వహించే క్విట్ కార్పొరేట్ ఉద్యమంలో రైతులు, రైతు కూలీలు, మేధావులు, సామాజికవేత్తలు, ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జుజ్జురి జయంతి బాబు, పమిడి వెంకట్రావు, సిపిఐ ఎంఎల్ నాయకులు నాగరాజు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంగనాల ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్కే బాబు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు పివిఆర్ చౌదరి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు, ఐఎఫ్టియు నాయకులు ఎం.ఎస్ సాయి, రైతు సంఘం జిల్లా నాయకులు మండవ శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం జిల్లా వి.బాలకోటయ్య, రైతు సంఘం సీనియర్ నాయ కులు పెంట్యాల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## మోడీ, ఆర్ఎస్ఎస్ కుట్రలను తిప్పికొడతాం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 5)

దళిత మహాసభ, దళిత సంఘాల ఐక్య వేదిక, మాల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ అంబేద్కర్ గ్రంథాలయంలో ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా దళిత ఉద్యమం నేత, దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ పాల్గొన్నారు. సదస్సు అనంతరం జూలియన్, డాక్టర్ వెంగళరావు, కురుగుంట్ల వెంకటేశ్వర్లు, కొండమూరి ప్రకాశ్లు సంయుక్తంగా మట్లాడుతూ.. సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ వ్యతిరేకమని అందుకు దళిత సంఘాలు, మాల సంఘాలు,అంబేద్కర్ సంఘాలు తీవ్రంగా ఖండించారు. మోడీ పార్లమెంట్లో ఏమెండ్మెంట్కు సాహసం చేయక, వోడి పోతానని తెలిసి, సుప్రీం కోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనం లో 6: 1గా ఆయా రాష్ట్రాలకు అధికారాలు ఇస్తూ తీర్పును మంజూరు చేయించి, తన చేతులు దులుపుకున్నారన్నారు. మోడీ, ఆర్ఎస్ఎస్ కుట్రలను తిప్పికొట్టి, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను సుప్రీం కోర్టులోనే కాపాడుకుంటామని, అందుకోసం దేశ వ్యాప్త ఆందోళనలకు వెనుకాడబోమని హెచ్చరించారు. మాలలు ఎవరూ అసంతృప్తికి లోను కాకుండా వుండాలని, న్యాయం మనవైపు వున్నదని, ఎక్కడ పోగొట్టు కున్నామో, అక్కడే న్యాయం సాధిస్తామని అని అన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, మాల సంఘాళ నాయకులు డాక్టర్ చప్పిడి ప్రియతం, మేరుగ రమేష్, బత్తుల ఆనంద్, చవల పిటర్పాల్, బత్తుల. రమణయ్య, మాల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు దళిత గిరిజన బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు సంఘీభావం తెలిపారు.

## విద్యార్థులకు హ్యాండ్వాష్ అంశంపై అవగాహన





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 5)

మండలంలోని బి చెర్లోపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం డెటాల్ బనేగా స్వస్థ ఇండియా కార్యక్రమంలో భాగంగా గ్రామాలయ సార్డ్స్ సంస్థ జిల్లా (ప్రాజెక్ట్ మేనేజర్) టి లక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల హెడ్ మాస్టర్ పి రత్న శంకర్ నాయక్ అధ్యక్షతన విద్యార్థులకు హ్యాండ్వాష్ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాముఖ్యంగా డేటాల్ సబ్బులు విద్యార్థులకు అందజేశారు. ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి ప్రలు ఒక్కరు తప్పనిసరిగా చేతుల పరిశుభ్రతను పాటించాలి. నిరంతరం ఒక ప్రక్రియగా సాంప్రదాయంగా కొనసాగించాలనేది తెలియవేస్తూ డెమో రూపంగా క్రిములను, బ్యాక్టీరియాను వివిధంగా తొలగించాలనేది విద్యార్థులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.సుజాత, బస్ గైడ్ టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుల్లలచెరువు నూతన తహశీల్దార్గా నయూమ్ అహ్మద్



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 5)

పుల్లలచెరువు మండల నూతన తహశీల్దార్గా యస్యండి నయూమ్ అహ్మద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇతర జిల్లాల నుంచి జిల్లాకు వచ్చిన తహశీల్దార్లను మరల వారి సొంత జిల్లాలకు బదిలీలో వెళ్ళిపోయారు. గతంలో ఈయన పల్నాడు జిల్లా ముండ్లమూరు మండలంలో పనిచేశారు. సాధారణ బదిలీలలో భాగంగా పుల్లలచెరువు మండల తహశీల్దార్గా యస్యండి నయూమ్ అహ్మద్ నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలవవచ్చు అని సూచించారు.

## ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయండి

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

కార్పొరేట్ సంస్థల సంపద పునఃపంపిణీ జరగాలి

కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

సమ్మేళనాల గోడ పత్రిక ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 5)

ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలు సెప్టెంబరు 1,2,3 తేదీలలో విశాఖపట్నంలో జరుగుతున్నాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఒంగోలు మల్లయ్య లింగం భవన్లో సమ్మేళనాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం ఏర్పడిన జాతీయ కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. ఏఐటీయూసీ ఈ దేశ స్వాతంత్రం కోసం కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి బ్రిటిష్ వారికి ఎదురు నిలిచిన అనేక త్యాగాలతో పోరాడిన ఏకైక కార్మిక సంఘం ఏఐటిసి అన్నారు. అదేవిధంగా దేశంలో స్వాంత్రానికి పూర్వం తరువాత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి మార్గదర్శకులుగా స్వతంత్ర సమరయోధులు బాలగంగాధర్ తిలక్ లాలా లజపతిరాయ్ జవహర్లాల్ నెహ్రూ సుభాష్ చంద్రబోస్ ఎస్ ఏ డాంగే, ఇంద్రజత్ గుప్తా ఏవి బర్ధన్, కేఎల్ మహేంద్ర రాజ బహుదూర్ గౌడ్, మగ్గం మొహిదీన్ ,ఎంఎస్ కపర్తి వై విజయ్ కుమార్ ఉద్యోగ వర్గాలను కార్మికులను కూడగట్టి ఐక్యంగా పోరాడాలన్నారు. అంతేగాక అనేక నెలల తరబడి అంగన్వాడీ కార్మికులు మున్సిపల్ కార్మికులు తమ హక్కుల కోసం కాంగ్రెస్ వేతనాల కోసం లక్షలాది మంది కార్మికులు వీధుల్లోకి వచ్చి ఆందోళనలకు నాయకత్వం వహించడం జరిగింది. ఈనాటికి ఆశ అంగన్వాడీ మధ్యాహ్న భోజనం వీధి వ్యాపారులు కార్మికులుగా గుర్తించకుండా వారి చేత పాలకవర్గాలు వెట్టిచాకరు చేయించుకుం టున్నాయని ఆవేదన చెందారు. గత 30 ఏళ్లుగా నూతన ఆర్థిక సంస్కరణ పేరుతో కార్పొరేట్ బడా పారిశ్రామిక వర్గం రాజ్యమేలుతుండటం వలన సంఘటిత, అసంఘటిత కార్మికులకు పని భద్రత లేకుండా పోయిందన్నారు. త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలన్నీ నిర్వీర్యమాయిపో యాయన్నారు. 73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్లో గత 15 ఏళ్లుగా వేతనాలు పెంచలేదని, విద్య వైద్య సౌకర్యాలు మెరుగైన వేతనాలు పెన్షన్ కరువయ్యాయన్నారు ఇలాంటి పరిస్థితుల్లో మన విశాఖపట్నంలో ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలు జరగటం చారిత్రిక ప్రాధాన్యత సంత్రించుకుం దన్నారు. గత పదేళ్లుగా దేశాన్ని ఏలిన బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్ టెలికం రైల్వే రోడ్లు ఓడ్రేవులు పోర్టులు తదితర ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కూడా కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు కారు చౌక కట్టుబెట్టాయన్నారు. ఉద్యోగ కార్మిక వర్గం చైతన్య వంతమై మరలా తమ హక్కులను చట్టాలను కాపాడటం కోసం సన్నద్ధం కావాలని చెప్పి పిలుపునిచ్చారు. ఏఐటియుసి నాయకులు పివిఆర్ చౌదరి మాట్లాడుతూ ఎలాంటి చట్టాలకు హక్కులకు నోచుకోకుండా వెట్టి చాకిరి గురవుతూ ఆధునికమైన కుటుంబ జీవనానికి దూరమవుతూ నానా రకాలుగా ఇబ్బంది పడుతున్న హమాలీ కార్మికులు ఆటో కార్మికులు వీధి వ్యాపారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు అదేవిధంగా అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్మిక నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం కరోనా కాలంలో విలవిలాడుతున్న సమయంలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా పారిశుద్ధ కార్మికులైన కోవిడ్ కార్మికులను ఆదుకొని ఆప్ కాస్లో చేర్చి పని భద్రత కల్పించి పర్మినెంట్ కార్మికులతో పాటు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. విశాఖపట్నంలో జరుగు సమ్మేళనాలు సందర్భంగా జరుగు ప్రదర్శన బహిరంగ సభలో ఉద్యోగ, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గద్దల బాలకోటయ్య, పాటిబండ్ల సిద్దయ్య, దాసరి పెదబాబు, హమాలీ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, మంద ఇజ్రాయిల్, పావులూరు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఓ మీద చర్యలు తీసుకోండి

(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, ఆగస్టు 5)



దత్తక్షేత్రం కాలనీ, వేటపాలెం స్ట్రయిట్ కట్ కరకట్టలపై కల్లూరి నాగరాజు చేసిన భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలపై, అక్రమ మట్టి తవ్వకాలపై విచారణచేసి ఆక్రమణలను, అక్రమ నిర్మాణాలను తొలగించి అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతోపాటు అతనికి సహకరించిన స్థానిక వీఆర్ఓ అమూల్య మీద తక్షణమే చట్టపరమైన చర్యలు చేపట్టమని కోరుతూ బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. గతంలో రూడ్ సెట్ సంస్థ కోసం కేటాయించిన భూమిలో కొందరికి ఇంటి స్థలాలు కేటాయించగా మిగిలిన భూమిని అక్రమ పద్ధతిలో గతంలో పదవీ విరమణ చేసిన తహశీల్దార్ సహకారంతో నిబంధనలకు విరుద్ధంగా, తప్పుడు పద్ధతిలో రికార్డ్స్ సృష్టించిన రిటైర్డ్ తహశీల్దార్, స్థానిక విఆర్ఓ అవినీతికి పాల్పడి పెద్దమొత్తంలో కల్లూరి నాగరాజుకు మిలిటరీ కోటా పేరుతో అక్రమ పద్ధతిలో బినామీ పేర్లతో ఇంటి స్థలాలను కట్టబెట్టారనీ స్థానికులు ధనుంజయ్, వెంకటేశ్వర్లు ఆరోపించారు. దత్తక్షేత్రం కాలనీలో ఖాళీ స్థలాలను వీఆర్వో అమూల్య సహకారంతో నాగరాజు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దత్తక్షేత్రం కాలనీలోని ప్లాట్ నంబర్ 202 కు దక్షిణం వైపున ఉన్న ఖాళీ స్థలం కూడా కల్లూరి నాగరాజు రిటైర్డ్ తహశీల్దార్, స్థానిక విఆర్ఓ అమూల్య లను ప్రలోభపెట్టి, అవినీతికి పాల్పడి వారి సహకారంతో ఆక్రమించుకుని ప్రహరీ నిర్మాణం చేశారనీ , ప్రహరీ నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికి స్థానిక విఆర్ఓ అమూల్య నిర్మాణ పనులను ఏమాత్రం అడ్డుకునే ప్రయత్నం చేయలేదనీ, దత్తక్షేత్రం కాలనీలో ఖాళీ స్థలాలు ఆక్రమణలకు గురి అవుతున్నా స్థానిక విఆర్ఓ అమూల్య అడ్డుకోకపోవడం, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకపోవడమే కాకుండా, క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చిన ఉన్నతాధికారులకు వాస్తవ సమాచారం తెలియజేయకుండా నీళ్ళున మలడం, వెంట సంబందిత రికార్డ్స్ వెంట తీసుకురాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందనీ వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. వీఆర్వో సహకారంతోనే స్ట్రైట్ కట్ కరకట్టను కూడా నాగరాజు ఆక్రమించి ఇనుప కంచెలతో ఫెన్సింగ్ వేశాడని జాయింట్ కలెక్టర్ కు తెలిపారు.

## జర్నలిస్ట్ బిన్నీ మియాన్ కుటుంబానికి ఆర్థిక భరోసా

దాతృత్వాన్ని చాటుకున్న రాపూరు మండల జర్నలిస్టులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 5)

రాపూరు మండల జర్నలిస్టులు దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన మాజీ జర్నలిస్ట్ బిన్నీ మియాన్ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు. జర్నలిస్టులు, దాతల సహాయ, సహకారాలతో లక్ష రూపాయలు పోగుచేసి మృతుని కుమార్తె ఏడు సంవత్సరాల వయస్సు గల మూనిష భవిష్యత్ అవసరాల కోసం పోస్ట్ ఆఫీస్ నందు నగదును జమ చేసి సంబంధిత పాస్ పుస్తకమును అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు చాంద్ భాషా,గోపీ చంద్ మాట్లాడుతూ వివిధ ఎలక్ట్రానిక్ మీడియా చానళ్ళలో పనిచేసి అనారోగ్య కారణాలతో మృతిచెందిన పేద మాజీ జర్నలిస్టు బిన్నీ కుటుంబ సభ్యులను ఆదుకోవాలని రాపూరు జర్నలిస్టు సోదరులు అందరూ మానవత దృపథంతో ఏకతాటిపై నిలిచి తలా కాస్త వేసుకొని, కొంతమంది దాతల సహాయంతో సమకూర్చిన లక్ష రూపాయలను పోస్టాఫీసులో డిపాజిట్ చేసి సంబంధిత పాసు బుక్ను బిన్నీ యామిన్ కుటుంబ సభ్యులకు అందజేశామని భవిష్యత్లో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

# పోలీసు గ్రీవెన్స్‌కు 119 ఫిర్యాదులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 5)

జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను నెల్లూరు పోలీసులు నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అడిషనల్ యస్. పి. (అడ్మిన్) సీహెచ్ సౌజన్య, అడిషనల్ ఎస్పీ(క్రైమ్స్) ఏవీఆర్‌పీబీ ప్రసాద్, ఉమెన్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ సాయినాథ్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 119 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ యస్. పి. (అడ్మిన్) సీహెచ్ సౌజన్య, అడిషనల్ యస్.పి.(క్రైమ్స్) ఏవీఆర్‌పీబీ ప్రసాద్, ఉమెన్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ సాయినాథ్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బీఐ సీఐ , కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 12న శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 5)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, జిల్లా ఇంటర్మీడియట్ విద్య బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో హెచ్‌సిఎల్‌టెక్ బి ప్రోగ్రాం ఉద్యోగ మేళాను ఈ నెల 12వ తేదీన (సోమవారం) శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాల, ఒంగోలు నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జె రవి తేజ యాదవ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని (నాన్ మాథ్స్) సి.ఇ.సి, బై.పి.సీ, హెచ్.ఇ.సి, ఒకేషనల్ కోర్సులకు 2023 - 2024లో సంబంధించిన ఇంటర్మీడియట్‌లో 75% కంటే ఎక్కువ ఉన్న అభ్యర్థులు ఈ ప్రోగ్రాంకి అర్హులుగా పేర్కొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో సీఏటీ పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ ఉంటుంది. ఇంటర్వ్యూలో కూడ ఎంపికైన అభ్యర్థులు హెచ్‌సీఎల్ నుంచి టెక్‌బీ ప్రోగ్రాంలో చేరుటకు ఆఫర్ లెటర్‌ను పొందుతారు. ఈ టెక్‌బీ ట్రైనింగ్ ప్రోగ్రాం యొక్క కాలపరిమితి ఒక ఏడాదిగా ఉంటుందన్నారు. మొదటి 3 నెలలు క్లాస్ రూమ్ శిక్షణ సమయంలో అభ్యర్థికి నెలకు రూ.10,000 చొప్పున స్టేఫండ్ అందించబడుతుందన్నారు. ట్రైనింగ్‌ని విజయ వంతంగా పూర్తి చేసిన అభ్యర్థికి ఉద్యోగిగా మారిన అనంతరం సంవత్సరంకు రూ.1,70,000 పొందవచ్చు. అభ్యర్థులు ఇంటర్మీడయట్ అర్హతతో మిగిలిపోకుండా, హెచ్‌సీఎల్ వారు అభ్యర్థుల ఉన్నత విద్యలో సహకారం అందిస్తారు. వీటి కొరకు ఆర్థికంగా కూడా సహకారాన్ని అందింస్తుంది హెచ్‌సీఎల్ ఈ అద్భుతమైన అవకాశాన్ని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జె.రవి తేజ యాదవ్ తెలిపారు. ఇతర వివరాలకు 8125215216 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# మండలంలో వర్గీకరణ సంబరాలు







(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 5)

సుప్రీంకోర్టు తీర్పుతో ఎమ్మార్పీఎస్ పోరాటం ఫలించిందని హర్షం వ్యక్తపరిచారు కనిగిరి నియోజకవర్గంలోని హెచ్‌ఎం పాడు మండలంలో స్థానిక హెడ్ క్వార్టర్‌లో కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ కోటయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కత్తి తిరుపాల్ మాదిగ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంతో ఆనందంతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారీ ర్యాలీతో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి ,ఎమ్మార్పీఎస్ పోరాటయోధుడు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. మాదిగల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ బాణా సంచారాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి రాజు మాదిగ, కనిగిరి నియోజకవర్గం కో ఇంచార్జ్ జెపి రాజు మాదిగ, వెలిగండ్ల మండల ఎంఆర్పిఎస్ నాయకులు గూడూరు శేఖర్ మాదిగ, కుమ్మరికుంట రాజు మాదిగ, పీసి పల్లె మండల అధ్యక్షులు నందిపాటి సుధీర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జిటికే రామయ్య మాదిగ, కనిగిరి ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంటూరి కిరణ్ మాదిగ, ఏం మార్పు వెంకటయ్య మాదిగ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గత 30ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగల చేస్తున్న పోరాటాన్ని అర్థం చేసుకున్న భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మాదిగల జీవితాంతం న్యాయస్థానానికి రుణపడి ఉంటారని, ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లలో మాదిగులకు న్యాయం చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ సారథ్యంలో తెలుగు రాష్ట్రాలలో అనేక పోరాటాలు చేయడం జరిగిందని, ఈ పోరాటాల్లో కొంతమంది మంది ఇబ్బందులు పడగా మరి కొంతమంది అసువులు బాసారని వారి పోరాటల ఫలితంగా నేడు ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణతో విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో మాదిగలకు న్యాయం జరిగే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంపాడు సీనియర్ ఎంఆర్పిఎఫ్ సీనియర్ నాయకులు మాసిపోగు వెంకటస్వామి, కత్తి కిషోర్, మాసిపోగు ఎర్రయ్య, కత్తి మత్తయ్య, రావినూతల కిషోర్ మాదిగ, చలికి నీటి రాజేష్, పరిషపోగు భాస్కర్, రావినూతల బాలయ్య మాదిగ, పరీక్ష పోగు రోశయ్య మాదిగ, రావినూతల సుధీర్ మాదిగ, ముద్దా యాకోబు, ఏసు పోగు ప్రభాకర్, బలసాని యెహోవాసువా, ఏసుపోగు సుధీర్, కాటిపోగు సునీల్, ఏసుపోగు నిరీక్షణ, కత్తి కిరణ్, కత్తి ఎజ్రా, కత్తి చిట్టి, కత్తి నాని, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# యువగళంలో మాట్లాడిన నోరు మంత్రి పదవి రాగానే మూగబోయిందా?

## ఎబివిపి ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 5)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) నెల్లూరు నగర శాఖ ఆధ్వర్యంలో జీవో నం. 77ను వెంటనే రద్దు చేసి పీజీ విద్యార్థులకు వెంటేనే ఫీజు రియంబర్స్మెంట్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నెల్లూరు విఆర్సి సర్కిల్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నెల్లూరు జిల్లా కన్వీనర్ రాహుల్ మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువగలం పాదయాత్ర సమయంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి అయినటువంటి లోకేష్ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేస్తామని చెప్పి, ఈరోజు అధికారం రాగానే ఏరు దాటాక తప్ప తగలడం అనే సామెతల లోకేష్ నడుచుకుంటున్నారని, దీనిపైన లోకేష్ అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టిస్తారించి జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత చదువుకు ఫీజు రియంబర్స్మెంట్ లేని కారణంగా దూరమవు తున్నారని ఆయన తెలిపారు, కాబట్టి పేద విద్యార్థులుకు ఉన్నత చదువులు కల్పించాలని దాని కోసం జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ పర్యటనలను అదేవిధంగా సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడికైనా ఏబీవీపీ వెనకాడ బోదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర సహాయ కార్యదర్శి సమీర్, సుమన్ మండల్, రాబర్ట్, వీఆర్‌సీ జోనల్ ఇంచార్జ్ వినోద్, హేమంత్, సుకుమార్,నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మినుము పంటకు సస్యరక్షణ చర్యలు





(షణ్ముఖ వెలుగు, అర్ధవీడు, ఆగస్టు 5)

మినుము పంటలో పళ్ళకు తెగులుకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్ అన్నారు. మండలంలోని నారాయణపల్లి గ్రామంలో మినుము పంటను పరిశీలించి పంటలో పళ్ళకు తెగులు గమనించి తెల్లదోమ నివారణ కు నీమయిల్ 500 ఎంఎల్, థయామిథక్సమ్ 250ఎంఎల్, ఫార్ములా4 500గ్రాములు, సాఫ్ 500 గ్రాములు ఎకరానికి పిచికారీ చెయ్యాలని రైతులకు తెలియ జేశారు. పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించు కోవాలన్నారు. పంట నమోదు ఫారం రైతు సేవ కేంద్రంలో సిబ్బందికి ఇవ్వాలని తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో పాపినేనిపల్లి, అర్ధవీడు రైతు సేవ కేంద్ర సిబ్బంది పఠాన్ ఇమ్రాన్ ఖాన్, మౌనిక, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల మహోత్సవం



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఆగస్టు 5)

మండలంలోని కంగనాలపల్లి పంచాయతీలోని కంగనాలపల్లి గ్రామంలో అంగన్‌వాడీ మెయిన్ కేంద్రం నందు తల్లిపాల మహోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాలు మహోత్సవానికి ప్రతి ఏడాది ఆగస్టు నెల మొత్తం నిర్వహించడం జరిగింది. సూపర్వైజర్ హేమావతి గర్భిణులకు, బాలింతలకు మూడు సంవత్సరాల లోపు బిడ్డలకు తల్లిపాలు విశిష్టత , తల్లిపాల కలిగే ప్రయోజనం గురించి చెప్పడం జరిగింది. మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మురుపాలు బిడ్డకు ఒకటేగా లాగా పనిచేస్తాయి తల్లికి బిడ్డకు మధ్య బంధం తల్లిపాల వల్ల ఏర్పడుతుంది అనే పదార్థం ఏర్పడుతుంది. తల్లిపాలు తాగడం వల్ల త్వరగా వ్యాధులు గురికావని తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హేమావతి , పంచాయతీ సెక్రెటరీ భాగ్యలక్ష్మి, స్కూల్ టీచర్స్ సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి, ఏ డబ్ల్యు, భోగ్యం శ్రావణి, దీవెనమ్మ, ఏఎన్ఎం వి వాసవి, ఆశ వర్కర్ బి.రమణ, మిరియంపల్లి బి.లక్ష్మి నారాయణమ్మ , ఒడ్డుపాలెం లక్ష్మి, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.


# పొదిలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విధుల బహిష్కరణ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 5)

పొదిలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విధుల బహిష్కరణ జరిగింది. గుంటూరు న్యాయవాది బి. నాగరాజు, మంగళగిరి న్యాయవాది జి గవస్కర్‌ల మీద అక్రమ కేసులు పోలీసులు బనాయించినందున విధుల బహిష్కరణ జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యం వి రమణ కిషోర్, కార్యదర్శి షేక్ షబ్బీర్, న్యాయవాదులు లక్ష్మిరెడ్డి, బి సురేష్ కుమార్, టి రామమెహనరావు, జి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఏ సురేష్ కుమార్, సుజాత, సలీమ్, కిషోర్, గౌతమి, మహేష్ బాబు, శ్రీ హర్ష, తదితరులు పాల్గొన్నారు.

# అనధికార విద్యుత్ వినియోగదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 5)

కనిగిరి పట్టణంలో కొంతమంది అనధికారికంగా విద్యుత్ వాడుతున్నారని, విద్యుత్తు ఒక స్తంభం ఒక ఇంటి సర్వీసు నుండి చాలామంది వారి ఇళ్లకు అధికారి కంగా విద్యుత్తును వాడుతున్నారనీ, సదరు ఇంటి యజమాని వారికి సర్వీస్ అవసరం లేదని వారి యొక్క సర్వీసును తొలగించమని అనేక పర్యాయములు విద్యుత్ శాఖ వారికి తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వెంటనే స్పందించి తనకు అక్కర్లేదని లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చిన వారి యొక్క విద్యుత్ సర్వీసును వెంటనే తొలగించాలని అనధికారికంగా విద్యుత్తును వాడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లిఖిత పూర్వకంగా డిఈని కోరారు. డీఈ సానుకూలంగా స్పందించి వెంటనే విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# బాధితులకు న్యాయం చేయాలి

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 73 ఫిర్యాదులు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 5)

బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను పరిష్కారించుటకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) యస్ వి శ్రీధర్‌రావు, పోలీస్ అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లాలో పలు ప్రాంతాల నుండి ప్రజలు వచ్చిన తమ తమ పిర్యాదులను వ్రాతపూర్వకంగా విన్నవించుకున్నారు. వారి యొక్క సమస్యలకు సానుకూలంగా స్పందించి ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, ఆయా పిర్యాదులను త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూస్తామని వారికి భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులతో మాట్లాడి అందిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని ఆదేశించారు. అలాగే పిర్యాదులపై వారు తీసుకున్న చర్యలపై కూడా నివేదిక ఇవ్వవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సమస్యలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, భూ, ఆస్థి వివాదాలు, ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు దిశా సీఐ షేక్ ఖాజావలి, ఎస్.సి, ఎస్.టి సెల్ సీఐ ఏ.వి. రమణ, ప్యానల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నేతలకు కృతజ్ఞతలు తెలిపిన వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే కరీమున్



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 5)

సింగరాయకొండ మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ ఎస్.కె కరీమున్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన శుభ సందర్భంగా ఆమె సింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బేసిన్ పార్టీల చేరిన ఈ సందర్భంగా దేశం పార్టీలో చేరిన ఉప సర్పంచ్ టిడిపి నాయకురాలు ఎస్.కె కరీమున్ ప్రధానంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి హ్యాట్రిక్ సాధించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ శ్రీ డోలాబాల వీరాంజనేయ స్వామికి ఉప సర్పంచ్ ఎస్కే కరీమున్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి డాక్టర్ స్వామి ఆమెకు మెడలో టిడిపి కండువా వేసి దేశం పార్టీలోకి విజయవంతంగా ఆహ్వానం పలికినట్లు తెలిపారు. అలాగే ప్రత్యేకంగా వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయినేతలతో పాటు దేశం పార్టీ కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ఉప సర్పంచ్ దేశం పార్టీ నాయకురాలు ఎస్కే కరీమున్ పేరుపేరునా ప్రత్యేకంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ సింగరాయకొండ మేజర్ పంచాయతీ గ్రామ అభివృద్ధికి నా వంతు గ్రామపంచాయతీ ప్రజలకు మంత్రి డాక్టర్ స్వామి సహాయ , సహకారాలతో గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఉప సర్పంచ్ ఎస్కే కరీమున్ అన్నారు. సమర్థవంతమైన పరిపాలన అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి డాక్టర్ శ్రీ డోలబాల వీరాంజనేయ స్వామి ఆదేశాల మేరకు సింగరాయకొండ గ్రామపంచాయతీని అన్ని రంగాలలో నాయకుల సహాయ ,సహకారాలతో అభివృద్ధి బాటలో పయనింపజేసేందుకు నా వంతు ఎల్లవేళలా పంచాయతీ అభివృద్ధికి మంత్రి స్వామి సహకారంతో నిధులు తెప్పించి గ్రామపంచాయతీ ప్రజలను ప్రతి నాయకుడు సూచనలు, సలహాలు ఉన్నారు. పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు అలాగే పార్టీ కోసం కష్టపడి పనిచేసే పార్టీని బలోపేతం చేసేందుకు ఆహర్నిశలు కృషి చేస్తానని సింగరాయకొండ తెలుగుదేశం పార్టీ నాయకురాలు ఉప సర్పంచ్ ఎస్కే కరీమున్ తెలిపారు.

# గ్రీవెన్స్‌డేకు హాజరైన మాజీ మంత్రి కాకాణి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 5)

నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమంలో యాష్ పాండ్‌కు గండిపడి నష్టపోయిన రైతులు, మత్స్యకారులకు వెంటనే ప్రభుత్వం స్పందించి, నష్టపరిహారం అందించాలని రైతులు, మత్స్యకారులతో కలిసి మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఏపీ జెన్కో ఏర్పడినప్పటి నుంచి ఈనాటి వరకు జరిగిన అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపించి, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని మాజీ మంత్రి కాకాణి డిమాండ్ చేశారు. నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో యాష్ పాండ్ కు గండిపడి నష్టపోయిన రైతులను, మత్స్యకారులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని వినతిపత్రం అందజేశామని కాకాణి తెలిపారు. దామోదరం సంజీవయ్య ధర్మల్ విద్యుత్ కేంద్రంలోని యాష్ పాండ్‌కు గండిపడడంతో పరిసర ప్రాంతాలలోని పొలాల్లోకి రొయ్యల గుంటల్లోకి, కాలువల్లోకి బూడిద చేరి నాశనమయ్యాయన్నారు. యాష్ పాండ్ గండిపడి వాటిల్లిన నష్టాన్ని అధికారులు అంచనాలు వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేసి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. మత్స్య సంపద దెబ్బతినడంతో జీవనోపాధిని కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం తగిన జీవనభృతిని అందించాలని కోరారు. యాష్ పాండ్ కు గండిపడటానికి గల కారణాలను పూర్తి స్థాయిలో న్యాయ విచారణ




జరిపించాలన్నారు. మహానేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో విద్యుత్ కొరత రాకూడదనే సదుద్దేశ్యంతో ధర్మల్ విద్యుత్ కేంద్రాన్ని తీసుకొని వచ్చారన్నారు. 2014కు ముందు అధునాతన బాంబులతో కూల్చుతానన్న చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత తానే తెచ్చినట్లు ప్రగల్భాలు పలికారన్నారు.

**చంద్రబాబుది ద్వంద్వ వైఖరి**

ఏపీ జెన్కో లాంటి ప్రభుత్వ రంగ సంస్థలలో టిడిపి ప్రభుత్వ హయాంలో రాజకీయ జోక్యం కారణంగా నష్టాల్లోకి వెళ్లిపోయాయి. సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు బల్కర్‌కు నెలకు 1లక్ష రూపాయల చొప్పున 16 బల్కర్లకు నెలకు 16 లక్షలు వసూలు చేస్తున్నారన్నారు.ఎన్నికలకు ముందు ఏపీ జెన్కో అధికారులు యాష్ పాండ్ పూడికతీత పనులకు టెండర్లు పిలిచారని కాకాని అన్నారు. టెండర్లు ఫైనల్ అయిన తర్వాత కాంట్రాక్ట్ పనులు ఆపించి, రేట్లు పెంచి కాంట్రాక్ట్ కొట్టేయాలని సోమిరెడ్డి ప్రయత్నించాడు, సోమి రెడ్డికి అధికారులు ససేమిరా అనడంతో, బేరసారాలు సాగించి, ధర కుదుర్చుకోవడానికి 2 నెలల సమయం పట్టిందన్నారు. సోమి రెడ్డి ధన దాహం కారణంగా యాష్ పాండ్ పరిసర ప్రాంతాలలోని రైతులు, మత్స్యకారులు, ప్రజలు బలయ్యారని ఆరోపించారు. యాష్ పాండ్ పూడికతీత పనులు జరుగుంటే ప్రమాదం జరి గుండేది కాదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న అనా లోచిత నిర్ణయాలు, సోమిరెడ్డి అవినీతి, అక్రమాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఆర్ అండ్ఆర్ ప్యాకేజీ అందించేందుకు శతవిధాలా ప్రయత్నించామన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన అవరోధాలు ఏర్పడ్డాయన్నారు. సోమిరెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను ఇతరులకు అపాదించాలని ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. సోమిరెడ్డి దొంగే..దొంగా...దొంగా! అన్నట్లు ప్రవర్తిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే,వివక్షత చూపిస్తే, రైతుల పక్షాన, మత్స్యకారుల పక్షాన, ప్రజల పక్షాన అండగా నిలిచి పోరాటం చేసైనా వారికి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని మాజీ మంత్రి కాకాణి తెలిపారు.

## మాజీ మంత్రులు ఆదాల, కాకాణి భేటీ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 5)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్, సర్వేపల్లి నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, మాజీ మంత్రులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి ఇరువురు సాయంత్రం భేటీ అయ్యారు. నెల్లూరు రామ్మూర్తి నగర్ లోని ఆదాల క్యాంపు కార్యాలయంలో(రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం)మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డితో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు అగ్రనాయకులు జిల్లా రాజకీయ అంశాలు, పార్టీ కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.

## ఘనంగా సినీ నటుడు రోహిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 5)

దిల్ దివానే ఫేం ద్వారా హీరోగా పరిచయమైన సినీ హీరో రోహిత్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఈ జన్మ వేడుకలకు అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి తండ్రి న్యాయవాది ఎం రవీందర్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సినీ హీరోగా రోహిత్ మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ, దాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, నూకరాజు మదన్ కుమార్‌రెడ్డి, పలువురు నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 5)

ఒంగోలులోని జాషువా కాలనీ నందు పక్షవాతంతో బాధపడుతున్న ఆనందరావుకు మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజమండ్రి వాస్తవ్యులు ఎస్ఎల్‌జీ గ్రూప్స్ అధినేత మల్లేడి వీర రాఘవరెడ్డి ఆర్థిక సహకారంతో సోమవారం నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. మేము సైతం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆనందరావు అనే వ్యక్తి గత ఏడేళ్ల నుంచి పక్షవాతంతో మంచంలోనే ఉంటున్నాడని, అతనికి గవర్నమెంట్ ద్వారా వచ్చే పెన్షన్ తప్పితే వేరే ఎటువంటి ఆదాయం లేదని బాగా ఇబ్బంది పడుతున్నారని మా దృష్టికి రాగా వెంటనే పలు దాతలను సంప్రదించగా మల్లెడి వీర రాఘవ రెడ్డి ముందుకు వచ్చి మేము సైతం ఫౌండేషన్ ద్వారా వారికి నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లేడి మనోజ్ కుమార్, జయ కుమార్, కిషోర్, నరసింహారావు, భూపతి రమేష్ , యాదల సుధీర్, జాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు మండల తహశీల్దార్ గా వి లావణ్య బాధ్యతల స్వీకరణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 5)

నెల్లూరు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సోమవారం వి లావణ్య ఉలవపాడు మండల తహశీల్దారుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తోటి సిబ్బంది పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు వి వీరయ్య, ఎఫ్ఎన్‌సిపిఎస్‌ఈఎస్ రాము, సర్వేయర్ శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పరుగులు

- కక్ష్య సాధింపులు వద్దు

- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 5)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 37వ డివిజన్, రామ్ నగర్‌లో సుమారు రూ.20 లక్షల నిధులతో సీసీ రోడ్లు పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ శంకుస్థాపన చేశారు. ప్రజలు మనమీద చాలా నమ్మకం పెట్టుకున్నారు. పదిమందికి మేలు చేసే పనులకు శ్రీకారం చుడదాం. మనకోసం కష్టాల్లో పని చేసిన నాయకుల, కార్యకర్తల గౌరవం పెరిగే విధంగా వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఒక వారం రోజులుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఒక జాతరను తలపిస్తూ ముందుకు సాగుతున్నాయని శ్రీధర్ రెడ్డి తెలిపారు. రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు ఏ ఒక్క నాయకుడు పాల్పడినా నేను సహించనని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ మేయర్ భానుశ్రీ విజ్ఞప్తి మేరకు మరో నెలరోజుల్లో 50 లక్షల రూపాయల నిధులను ఈ డివిజన్ లో అభివృద్ధి పనులకు కేటాయిస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివరించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల, జనసేన పార్టీ కార్యకర్తల గౌరవం పెంచే విధంగా పనిచేస్తామని రూరల్ నియోజకవర్గంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ జలదంకి సుధాకర్, టీడీపీ నాయకులు గుండాల మధుసూధన రెడ్డి, కే.వి.ఆర్. విజయ్, వినోద్ కుమార్ రెడ్డి, టి.ఎస్. శ్రీనాథ్, వడ్లమూడి రమేష్ చౌదరి, సుధాకర్ నాయుడు, ప్రసాద్ నాయుడు, షరీఫ్ ఉద్దీన్, సిరాజ్, మిద్దె శ్రీనాథ్, హేమ్రి జార్జి, వేణు, కార్తీక్, పి.వి. రాజేష్, ఉన్నం మహేష్, కత్తి సురేష్, బండి రమేష్, అఖిల్, శ్రీను, సురేష్, షాన్ వాజ్, మాల్యాద్రి, చేవూరు సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

# సీఐ హజరత్తయ్యకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి సీనియర్ లీడర్ పులి ప్రసాద్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 5)

సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్యని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొండపి వ్యవసాయ శాఖ మార్కెటింగ్ యాడ్ మాజీ వైస్ చైర్మన్ బింగినపల్లి గ్రామ నివాసి పులి ప్రసాద్ యాదవ్, ఆయన మిత్రబృందం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పులి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ గతంలో సింగరాయకొండ మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్గా పనిచేసి మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీ ప్రజలకు నాయకులకుల స్నేహపూర్వక సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తిరిగి ఇదే సర్కిల్ పరిధిలో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా మరలా తిరిగి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని శాంతిభద్రతలు పూర్తిగా అదుపు చేయగలిగిన సత్త కలిగిన సమర్థవంతమైన సర్కిల్ ఇన్స్పెక్టర్ హజ రత్తయ్య ఇక్కడికి బదిలీపై రావటం ఎంతో శుభసూచకమని పులి ప్రసాద్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు . అంతేకాకుండా లాఅండ్ ఆర్డర్‌ను పోలీసు రూల్స్ ప్రకారం నేరాలను అదుపు చేయగలిగిన సమర్థవంతమైన పోలీస్ అధికారిని ఈ ప్రాంతా ప్రజానీకానికి పోలీస్ అధికారి హజ రత్తయ్యను ఇక్కడ నియమించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామికి పులి ప్రసాద్ యాదవ్ ఆయన మిత్రబృందం ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా సర్కిల్ పరిధిలో సమర్థవంతమైన పోలీస్ అధికారి హజరత్తయ్యని ఇక్కడ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నియమించినందుకు మంత్రి డాక్టర్ స్వామికి కొండపి వ్యవసాయ శాఖ మార్కెటింగ్ యాడ్ మాజీ వైస్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బింగినపల్లి గ్రామ నివాసి పులి ప్రసాద్ యాదవ్, ఆయన మిత్రబృందం ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.




## తల్లిపాల వారోత్సవాల అవగాహన సభ, ఫ్రెండ్షిప్ డే సంబరాలు







(షణ్ముఖ వెలుగు, ఆదోని, ఆగస్టు 5)

వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ (వామ్) ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల అవగాహన సభ ఘనంగా జరిగింది. తల్లి పాల అవశ్యకత గురించి, పిల్లలకు అవి చేసే మేలు, గురించి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రఖ్యాత గైనకాలజిస్ట్ డాక్టర్‌వర ప్రసన్న వివరణత్మకంగా, విపులంగా వివరించారు. 300 మందికి పైగా హాజరైన ఆదోని పట్టణ చిన్నపిల్లల కలిగి ఉన్న తల్లులకు, డాక్టర్ గారిచ్చిన సలహాలు సూచనలు ఎంతో ఉపయోగపడుతుందని వామ్ అధ్యక్షులు, వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ఆగస్టు నెల మొదటి ఆదివారం జరుపుకునే స్నేహితుల దినోత్సవం కార్యక్రమం కూడా ఘనంగా జరుపుకుని స్నేహ భావం చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి వామ్ ఆధ్యక్ష కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్ గుప్తా నాయ కంటి రఘు, కోశాధికారి డాక్టర్ రంజిత్, వామ్ మహిళా విభాగ అధ్యక్ష, కార్యదర్శులు వంకాదారు మమతా శ్రీ, నాయకంటి శ్రీదేవి, కోశాధికారి అనూష, తదితరులు పాల్గొన్నారు.

## గద్దలగుంటలో తల్లిపాల వారోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 5)

ఒంగోలు నియోజకవర్గం 32వ డివిజన్‌లో సోమవారం తల్లిపాల వారోత్సవం గద్దలగుంట తల్లిపాల వారోత్సవం జరిగింది. ఏ సెక్టార్ నందు సూపర్వైజర్ ఆదిలక్ష్మి ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ డ్వాక్రా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షురాలు ఉప్పలపాటి నాగేంద్రమ్మ ముఖ్యఅతిథిగా హాజరై తల్లుల కు తల్లిపాల గురించి తల్లి బిడ్డ తల్లిపాలు తాగటం వలన కలిగే ప్రయోజనాల గురించి తల్లులకు వివరించి చెప్పడం జరిగింది. గద్దలగుంట ఏ సెక్టార్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ ఎస్ వి ఉమామహేశ్వరి, యు శ్రీదేవి, కే రజనీకుమారి, ఆయాలు పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ధూళిపాళ్ల జన్మదినోత్సవ వేడుకలు







(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 5)
ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు జన్మ దినోత్సవ వేడుకలు వికలాంగుల వేదిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు సోమవారం కార్యాలయంలో వికలాంగులు, ప్రజా హక్కుల వేదిక కార్యకర్తలు స్నేహితులు మధ్య ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎన్జీవో అసోసియేషన్ నాయకులు షేక్ హజరత్ ఆలీ, పంచాయతీ కార్యదర్శి యూనియన్ నాయకులు సింగంపల్లి రాంప్రసాద్, వెలిగొండ సత్రం కార్యదర్శి మురళి, కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు సాదు చలపతిరావు, దళిత హక్కుల వేదిక నాయకులు గోన దానయ్య, మాట్లాడుతూ మల్లికార్జున రావు వికలాంగుల హక్కుల వేదిక, ప్రజా హక్కుల వేదిక నాయకులుగా ప్రజా సేవలో ఆయన చేస్తున్న కృషిని వారు అభినందించారు, ఎంతోమంది వికలాంగులకు అండగాలించారని వారు అన్నారు. ఆరువేల రూపాయలు వికలాంగులు పింఛన్ తీసుకోవడంలో వారు చేసిన పోరాటాన్ని అభినందించారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా అనేక మంది వికలాంగులకు ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత మల్లికార్జున



రావుకు దక్కుతుందన్నారు. రాష్ట్ర ఎన్జీవో అసోసియేషన్ నాయకులు సింగంపల్లి రాంప్రసాద్ కుమార్తె నాగ హరి లక్ష్మి సరయు పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల మధ్య ఘనంగా జరిగింది. వికలాంగుల పాఠ శాలలో మధ్యాహ్న భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో







సింగంపల్లి కవితా రాజేశ్వరి, వికలాంగుల నాయకులు శ్రీరామలక్ష్మి, పాలడుగు నాగేశ్వరరావు, శ్రీనివాసులు రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీను, బీబీ జాన్, వెంకటేశ్వర్లు, తిరిపాలు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 5)
మండలంలోని దొడ్డంపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న 5గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.5,700 నగదు స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

## తల్లిపాల వారోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 5)
వరదయ్యపాలెం మండలం పాండూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గల కంచర పాలెం గ్రామంలోని తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ దేవ కుమారి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిత మాట్లాడుతూ తల్లిపాలు అమృతం వంటివి అని, తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకి ఎంతో ప్రయోజనము అని తెలిపారు. తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ అని,తల్లి పాలు త్రాగిన పిల్లలు, చురుకుగా ఉంటారని, వారిలో గ్రహణ శక్తి ఎక్కువ అని, తెలిపారు. గ్రామములో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పవన కుమారి, ఎమ్మెల్ హెచ్ పి బేబీ, ఏఎన్ఎం సత్యా కామేశ్వరి, ఏ డబ్ల్యూ టీచర్ గీత, ఆశా వర్కర్లు అంజలి, సుకన్య, సుజాత, ఏడబ్ల్యు హెల్పర్ నయనమ్మ పాల్గొన్నారు.

## కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన వైస్ ఛాన్సలర్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 5)
విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా సంజీవిని డిగ్రీ కాలేజీ, రావుస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్, రావుస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ స్టడీ, జగన్స్ కాలేజీ, కళాశాలలలోని మౌలిక వసతుల పైన, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పనితీరు ఇంటర్నల్ ఎగ్జామ్స్లను పరిశీలించారు. అక్కడ గుర్తించిన లోపాలను బట్టి అసంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలలు సమాజ నిర్మాణం కోసం పనిచేయాలని హితవు చేశారు. అనంతరం తరగతి గదులు, లేబరేటరీస్, ఇతర వసతుల నాణ్యతను, సిలబస్ అమలు, పరీక్షా విధానం, విద్యా నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ప్రమాణాలు, పనితీరు మెరుగు పరుచుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఉపకులపతితో పాటు విశ్వవిద్యాలయ డీన్ (కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్) డాక్టర్ యం ఉస్సేనయ్య ఉన్నారు.

## 13వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 5)
ఆజాదికా అమృత్ మహెూత్సవాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ వరకు జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఓ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 6వ తేదీన హర్ఘర్ తిరంగా కార్యక్రమంపై ఎగ్జిబిషన్, 7న ర్యాలీలు, 8న డ్రాయింగ్, పెయింటింగ్, చర్చావేదికలు, పోస్టర్ మ్యాకింగ్, జింగిల్స్ రూపొందించడంపై పోటీలు నిర్వహించడం, 9న సాంస్కృతిక కార్యక్రమాలు, 10న స్వాతంత్ర్య సమరయోధుడు వివి గిరి జయంతి నిర్వహణ, సాయంకాలపు హారతులు, 11న వారసత్వ నడకలు, 12న క్రీడాపోటీలు, 13న జాతీయ పతాకంతో సెల్ఫీలు దిగుట మొదలగు దేశ సమగ్రత, జాతీయభావం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇందుకు సంబంధించి విధులు కేటాయించిన ఆయాశాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలందరూ హర్ఘర్ తిరంగా కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## పది లీటర్ల నాటు సారా, 800 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 5)
మండలంలోని ఓబులాపురం అటవీ ప్రాంతంలో నాటు సారా బట్టిలపై సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. 800 లీటర్ల బెల్లం ఊట, 10 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేసి ఒకరిని అదుపులోకి తీసుకుని సెబ్ అధికారులు విచారిస్తున్నారు.

## పొదిలి తహశీల్దార్గా ఎంవి కృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 5)
పొదిలి మండల తహశీల్దార్గా ఎంవి కృష్ణారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి ఆర్ఐ కె సుబ్బారావు ఆధ్వర్యంలో విఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది నూతన తహశీల్దార్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మర్రిపూడి తహసీల్దారుగా జ్వాలా నరసింహారావు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 5)
మర్రిపూడి మండల తహసిల్దార్గా జ్వాల నరసింహారావు సోమవారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తహసీల్దార్ భూపతి కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు అభినందనలు తెలిపారు.

## జీవో నంబర్ 77ను వెంటనే రద్దు చేయాలి

### విద్యాశాఖ మంత్రి లోకేష్ స్పందించాలి
### అఖిల భారతీయ విద్యార్థి పరిషత్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 5)
డిగ్రీ పూర్తయిన తర్వాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదివేటువంటి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ ఇవ్వకుండా గత రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 77 విద్యార్థులకు భారంగా మారిందని, దీనిని రద్దు చేయాలని ఏబీవీపీ నాయకులు ఒంగోలు నగరంలోని కలెక్టర్ ఆఫీస్ నందు విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విభాగ్ కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ జీవో నెంబర్ 77ను మేము అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని, ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో అనేకమార్లు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తి అయినప్పటికీ ఈ అంశం మీద స్పష్టత లేదని విద్యార్థులు అంటే ఇంత నిర్లక్ష్యమా అని మండిపడ్డారు. కానీ రాష్ట్రప్రభుత్వం మాత్రం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులకు సంబంధించి కౌన్సిలింగ్ నిర్వహిస్తుందని, తద్వారా విద్యార్థులు ఏ కళాశాలలో చేరాలో అర్థం కాక అయోమయంలో ఉన్నారని తెలియజేశారు. తక్షణమే జీవో నెంబర్ 77ను రద్దు చేసి ప్రతి ఒక్క విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఇది విద్యార్థుల యొక్క భిక్ష కాదు మా యొక్క హక్కు అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అంకిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహించి జీవో నెంబర్ 77ను రద్దు చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఇటువంటి విద్యా వ్యతిరేక జీవోలు తీసుకువచ్చిన కారణంగా గత రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు చరమగీతం పాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, అయ్యప్ప, గురునాథ్, తంగిళ్ళ, నవీన్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలు ప్రకాశం జిల్లాలో కలపాలి

### మార్కాపురం ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 5)
ఒంగోలులోని ఎంసీఏ భవనం నందు మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేయాలని కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో కలిపేలా ఏర్పాటు చేయాలని ఈ నెల 7వ తేదీన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ప్రస్తుతం కందుకూరు నియోజకవర్గం నెల్లూరు జిల్లాలో ఉన్నందున చాలా ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయని అలాగే అద్దంకి నియోజకవర్గానికి కూడా బాపట్ల వెళ్లాలంటే చాలా దూరం అయినందున ప్రకాశం జిల్లాలోని ఈ రెండు నియోజకవర్గాలను కొనసాగే విధంగా కాలయాపన చేయకుండా చర్యలు తీసుకునే విధంగా ఉద్యమానికి సిద్ధం కావాలని కోరారు. మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకునే విధంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం కొరకు ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయటం జరుగుతుంది అని శ్రీనివాసులు తెలిపారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# 700 చపాతిలు చెయించింది వాస్తవమే ఐటీడీఏ పీవో రవీంద్రారెడ్డి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 5)
యర్రగొండపాలెం పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలలో చిన్నారి విద్యార్థులతో 700 చపాతిలు చెయించింది వాస్తవమేనని ఐటీడీఏ పీవో రవీంద్రారెడ్డి తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలకు తనీఖీకి వచ్చిన ఆయన సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే విద్యార్థులతో చపాతీలు చేయించిన విషయంలో వార్డెన్‌కు మెమో ఇచ్చామని, విచారలో నిజానిజాలు తేల్చి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిబ్బంది విద్యార్థులను చదువుకే పరిమితం చేయాలే తప్ప ఇలా వెట్టి చాకీరి చేయించడం తప్పు అని అన్నారు.

# బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

## ఆత్మహత్యకు కారణం ఏమిటనేది తెలియాల్సి ఉంది



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 5)
పట్టణంలోని రింగురోడ్డు వద్ద తను ఉంటున్న హాస్టల్ రూంలో ఫ్యాన్‌కి ఉరి వేసుకొని బీటెక్ విద్యార్థిని జక్కి రేణుక ఎల్లమ్మ ఆత్మహత్యకు పాల్పడింది. మాచర్ల మండలంలో న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతున్న విద్యార్థిని స్వగ్రామం కర్నూలు జిల్లా డోన్. విద్యార్థిని మృతి పై మాచర్ల పోలీసులు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# మున్సిపాలిటీ ఆస్తుల ఆక్రమణ దారులపై కఠిన చర్యలు

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 5)
కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తులను రోడ్లు, కాలువలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి ప్రజల ఫిర్యాదు మేరకు పట్టణంలోని 15,17 వార్డులోని ఆల్ఫా స్కూల్ బ్రాహ్మణ కళ్యాణ మండపము ప్రాంతంలో పర్యటించి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రాంతంలో ఎవరైనా మున్సిపాలిటీ సంబంధించిన ఆస్తులు కాలువలు, రోడ్లు, స్థలాలు ఎవరైనా ఆక్రమిస్తే ఆక్రమణదారులు ఎంతటి వారైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవన్నారు. మున్సిపాలిటీ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత అటు అధికారుల పై, స్థానిక నాయకులు లేదా ప్రజల పై కూడా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేవకి రాజీవ్, సానిటరీ కార్యదర్శి ధూళిపాళ్ల రాజశేఖర్, డాక్టర్ నాయబ్ రసూల్ ఆజామ్, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీకి విశేష ఆదరణ ఉంది

## కిషోర్ గునుకుల

## నెల్లూరులో వేడుకలా జరిగిన క్రియాశీలక సభ్యత్వ నమోదు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 5)
నెల్లూరు సిటీలో 6000 పైచిలుకు జిల్లా వ్యాప్తంగా 30,000 పై సభ్యత్వాలే దీనికి నిదర్శనమని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లూరు సిటీ పర్యవేక్షకులు గునుకుల కిషోర్ అన్నారు. గత ఏడు రోజులుగా నెల్లూరు సిటీ గాంధీ బొమ్మ వద్ద టెంటు ఏర్పాటు చేసి జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లూరు సిటీ పర్యవేక్షకులు గునుకుల కిషోర్ జనసేన పార్టీ తరపున క్రియాశీలకు సభ్యత్వం నమోదు చేస్తున్నారు. సోమవారం చివరి రోజు కావటంతో ఇంకా ఎవరైనా నమోదు చేసుకోకుంటే వాట్సాప్‌లో వారి వివరాలను పంపి నమోదు చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జనసేన పార్టీకి విశేష ఆదరణ కలిగి ఉంది అనేదానికి నిదర్శనం నిన్న ఎన్నికల ప్రభంజన విజయమన్నారు. ఈ రోజు క్రియాశీలక సభ్యత్వం నమోదు అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మీద అపారమైన నమ్మకంతో ప్రజలు చారిత్రాత్మక విజయాన్ని ఇవ్వటమే కాక గత ఏడాదిలో 650000 ఉన్న సభ్యత్వాలు ఈ రోజు 11 లక్షల జనసేన కుటుంబంగా మారాయన్నారు. జిల్లా పర్యవేక్షికులు జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ గారి ఆధ్వర్యంలో 9500 ఉన్న సభ్యత్వాలు ఈరోజు 30000 మైలురాయి దాటి ఒక పటిష్టమైన పార్టీ నిర్మాణాన్ని చేపట్టారు. జనసేన పార్టీ జిల్లా కార్యాలయం కేంద్రంగా జనవాణి కార్యక్రమం త్వరలో ప్రారంభమవుతుంది. ప్రజల సమస్యలు పరిష్కారం ప్రజాధరణ కలిగిన పరిపాలన పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమవుతాయని అందరూ నమ్ముతున్నారు. జనసేన పార్టీకి గల పటిష్టమైన లీగల్ కమిటీలతో ప్రజలందరికీ సమస్యకి తోడుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,సిటీ పర్యవేక్షకులు గునుకుల కిషోర్, అలేఖ్, హరి, మౌనేష్, కెవీఆర్, పేరయ్య, హేమచంద్ర యాదవ్, ప్రశాంత్ గౌడ్, వినోద్, షాజహాన్, బాలు, బన్నీ, వర, కాషిఫ్, షారు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పేర్నమిట్ట ప్రాంగణాన్ని సందర్శించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి

## ప్రాంగణ వివరాలు విసి కి తెలిపిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 5)
ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పేర్నమిట్ట ప్రాంగణాన్ని ఏ.కే.యూ.ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి సోమవారం సాయంత్రం సందర్శించారు. సదరు ప్రాంగణం ప్రాంగణంలో ఉన్న భవనాన్ని, ఖాళీ స్థలాన్ని పరిశీలిం చారు. ప్రస్తుతం ఉన్న భవనం లోని గదులు పరిపాలన కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏ విధంగా కేటాయించాలనే విషయాన్ని వి.సి ప్రొఫెసర్ మూర్తితో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు చర్చించారు. నిధులు మంజూరు అయినట్లయితే ప్రస్తుతం ఉన్న భవనం పైన మరొక భవనాన్ని నిర్మించి నట్లయితే పరిపాలన అధికారులకు ఎటువంటి ఇబ్బందులూ కలుగకుండా ఉంటాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన భవనాలు నిర్మించేందుకు అనువైన స్థలాలతో బాటుగా క్రీడా ప్రాంగణాన్ని కూడా పరిశీలించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి వెంట రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షణ్ముఖ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 5)
స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం రోజున మొదటి సంవత్సర విద్యార్థినీ, విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమం వేడుకను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య పాల్గొని మాట్లాడుతూ కళాశాలలో అత్యున్నతమైన సాంకేతికతో కూడిన విద్యతో పాటు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని, విద్యార్థినీ, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలన్నారు, కిట్స్ కళాశాలలో చదివేందుకు ఎంపిక చేసుకున్న ఇంజనీరింగ్ విద్యార్థిని, విద్యార్థులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలానే ప్రతి ఒక్క తల్లిదండ్రులు కూడా నెలలో ఒకసారి అయినా కాలేజీకి వచ్చి మీ అమ్మాయి, మీ అబ్బాయి కాలేజీకి సక్రమంగా వస్తున్నారా లేదా అని కనుక్కోవాలని తెలిపారు.విద్యార్థిని విద్యార్థులకు కళాశాలకు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై అధ్యాపకులు బోధించే పాఠాలను విని 100% ఉత్తీర్ణత సాధించాలని జీవితంలో మంచి ఉద్యోగాలు సంపాదించా లని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బీటెక్ లో ఉండే విధి విధానాలు అకాడమిక్ యాంటీ ర్యాగింగ్ చట్టాల గురించి వివరించారు. మా కిడ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మీరు ఎంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పివి అనిల్ కుమార్ వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే రమణారెడ్డి, ఏ.అమృతవల్లి, పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన హరిబాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 5)
యర్రగొండపాలెం మండలం నూతన తహసీల్దార్‌గా ఎం హరిబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది, పలువురు నాయకులు ఆయనను కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# యువత భవిత తెలుగుదేశంతోనే

## అనుమోలు సాంబశివరావు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 5)
దేశ భవిత రాష్ట్ర యువతతోనే ముడిపడి ఉందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు అన్నారు. మండల కేంద్రమైన జూనియర్ కళాశాలలో సోమవారం రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత టెక్స్ట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టిక పేద విద్యార్థులకు అండగా నిలవడం కోసం ఉచితంగా టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేయడం శుభపరిణామం అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం నాడు నేడు అని విద్యార్థులను మోసం చేస్తే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటర్మీడియట్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు. కళాశాల ప్రాంగణానికి అవసరమైన రోడ్డు, హై టెన్షన్ వైర్లు తొలగింపు, ప్రహరీ నిర్మాణం వంటి వసతులతో పాటు హాస్టల్ ప్రాంగణం ఏర్పాటుకు అవసరమైన నిధుల కొరకు మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను త్వరితన పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవిచంద్రబాబు, ఎంఈఓ 2 హరిబాబు, కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రబాబు, స్థానిక నాయకులు వల్లపోతు రమేష్, తానికొండ మహేంద్ర, తదితర నాయకులు హాజరయ్యారు.

# కూరగాయల సాగు లాభదాయకం

## సూచనలు ఇచ్చిన వ్యవసాయ అధికారులు



(షణ్ముఖ వెలుగు, రాచర్ల, ఆగస్టు 5)
కూరగాయల సాగు లాభదాయకమని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని అనుములపల్లి గ్రామంలో ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పత్తి, చిక్కుడు పంటలను సహాయ వ్యవసాయ సంచాలకులు గిద్దలూరు డి.బాలాజీ నాయక్, రాచర్ల మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్ సందర్శించారు. పత్తి పంటలో 16 నుండి 18 కొమ్మలు వచ్చిన తర్వాత పైన తలలు తుంచడం వలన పక్క కొమ్మలు బాగా వచ్చి, ప్రతి కొమ్మకు 5-6 కాయలు అదనంగా వచ్చి అధిక దిగుబడి సాధించవచ్చునని సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ రైతులకు తెలిపారు. అవసరానికి మించి రసాయనకి ఎరువులు ఎక్కువగా వాడటం వలన పురుగులు తెగుళ్ల ఎక్కువ గా వచ్చే అవకాశం ఉందన్నారు. పంటలలో పురుగులు, తెగుళ్ల ఏమైనా ఉన్నట్లయితే వ్యవసాయ శాఖను సంప్రదించి సరైన మందు తెలుసుకొని పిచికారి చేయవలెనని తెలిపారు. అనంతరం చిక్కుడు పంటను పరిశీలించారు. చిక్కుడు పంటలో తామర పురుగులు ఉధృతి ఎక్కువగా ఉందని, తామర పురుగులు ఆకు అడుగు భాగనా చేరి రసం పీల్చడం వలన ఆకులన్నీ పసుపు పచ్చగా మారి వైరస్ తెగులు ఎక్కువగా వస్తున్నాయని, దీని నివారణకు గాను ఫిప్రోనిల్ 2 ఎంఎల్ లీటర్ నీటి కలిపి పిచికారి చేయవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విత్తనాధికారి బి సంపత్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకుడు యు వెంకటరమణ, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.